Reg. No. 1118. 318817 త్రివర్ణ రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Saturday, 21-8-43 No. 120

'అధికార దుర్వినియోగము' బొంబయి హైకోర్టుతీర్పు

బొంబాయి, ఆగస్టు 20:—

విచారణలో నున్న సదాశివశంకర్ రజితకర, గోవిందలాల్ పరీఖ్ అను యిద్దరు ఖైదీలపక్షమున వారి బంధువులు బొంబాయిహైకోర్టులో హెచ్. యస్. కార్బసు దరఖాస్తులు చేసియుండిరి. ఈ దరఖాస్తులను ప్రధాన న్యాయమూర్తి యగు సర్ జాన్‌బో మాంటుగారును, న్యా॥ రాజాధ్యక్షుగారును విచారించి వెంటనే ఈ ఖైదీలను విడుదలచేయవలెనని ఉత్తరువు చేయుచు యిట్లు చెప్పిరి:—

ప్రభుత్వోద్యోగులు తమ అధికారముల నెంత దుర్వినియోగము చేసిరో ఈ కేసు వలన స్పష్టమగుచున్నది. జిల్లా మేజిస్ట్రేటు యొక్క కార్యనిర్వహణాధికారములును న్యాయాధికారములును ఈ దేశములో నెంత గజిబిజిగా మన్నవో గూడ ఈ కేసు వల్ల స్పష్టమగుచున్నది"

గత డిసెంబరు 8 వ తేదీన పూనాలో అరెస్టయిన నాటినుండియు ఈ ముద్దాయి లిరువురును చెరసాలలో డిటెయిను చేయబడిరి. గత మంగళవారంనాడు హేబియస్ కార్పసు దరఖాస్తులు విచారణకురాగా ఈ కేసులలో గావింపబడిన ఉత్తరువుల నన్నిటిని కోర్టువారియెదుట దాఖలు చేయవలెననియు, ఖైదీలను కోర్టులో హాజరుపెట్టవలెననియు న్యాయమూర్తులు ఉత్తరువు గావించిరి.

తీర్పులోని వివరములు

సదాశివశంకరు కేసులో తీర్పుచెప్పుచు ప్రధాన న్యాయమూర్తి ఈ క్రిందివిధముగా సెలవిచ్చెను:—

ఫిబ్రవరి 20 తేదీవరకు రిమాండులోనుండవలసినదని ఫిబ్రవరి 6 తేదీన మేజిస్ట్రేటు ఉత్తరువు గావించినప్పుడు ఆయన క్రిమినల్ ప్రాసీజరు కోడ్డు నందలి 344 సెక్షనును యెంతమాత్రము పరిగణింపకపోయెను. రిమాండులో నుంచుటకు కారణములేవో వ్రాతపూర్వకముగా తెలుపవలెనని ఆ సెక్షనులో కలదు. కాని మేజిస్ట్రేటు పోలీసుల దరఖాస్తును తిరస్కరించు అను ఒక్క మాటతో ధృవపరిచెను. ఇది వ్రాతపూర్వకమగు పుత్తరు వెన్నటికిని కాజాలదు. ఫిబ్రవరి 20 తేదీతరువాత రిమాండులో నుంచుటకు అసలు పుత్తరువే లేకపోవుటచే ముద్దాయి డిటెన్షను అశాస్త్రీయమగుచున్నది' దరిమిలాను కేసు పూనాసిటీ మేజిస్ట్రేటువద్దకు మార్చబడెను. ఒకసెలయైనతరువాత మేజిస్ట్రేటు కేసు విచారణ ప్రారంభించెను. కాని మరియొక కేసులో విచారణ పూర్తియగువరకు ఈ కేసు విచారణ ఆపవలసినదని జిల్లా మేజిస్ట్రేటు పబ్లిక్ ప్రాసిక్యూటరును కోరెను. ఈ కారణముచేత, తన విధి ననుసరించి కేసును వాయిదావేయవలెనని ముద్దాయి సమక్షమున గాని ఆతని న్యాయవాదుల సమక్షమున గాని పబ్లిక్ ప్రాసిక్యూటరు సిటీ మేజిస్ట్రేటుయెదుట దరఖాస్తు పెట్టుటకుబదులు జిల్లామేజిస్ట్రేటు ఉత్తరువులు తెలుపుచు సిటీమేజిస్ట్రేటుకు స్లాలుగునుక్కలు వ్రాసెను. మారమాటాడకుండ కేసును వాయిదావేయుచు సిటీ మేజిస్ట్రేటు జులై 14 తేదిన ఉత్తరువు చేసెను.

ఈ ఉత్తరువును కార్యనిర్వాహకవర్గము వారి ఉత్తరువుగా పరిగణింపవలెనో, న్యాయశాఖాధికారి ఉత్తరువుగా పరిగణింపవలెనో స్పష్టమగుటలేదు. కాని అది ముద్దాయి సమక్షముగాని, ముద్దాయి న్యాయవాదుల సమక్షమున గాని గావింపబడియుండలేదు. జిల్లా మేజిస్ట్రేటు కార్యనిర్వాహకాధికారములను న్యాయాధికారములును ఈ దేశములో యెంత గజిబిజిగా నున్నవో ఈ కేసువల్ల సుస్పష్టమగుచున్నది."

ముద్దాయిని డిటెయినుచేయుట న్యాయశాస్త్ర విరుద్ధమనియు, ఆతని వెంటనే విడుదల చేయవలెననియు న్యాయమూర్తి ఉత్తరువు గావించెను.

పరీక్ కేసునందలి సందర్భములుగూడ నిట్టివేయగుటచే ఆతనినూడ విడుదల చేయవలెనని న్యాయమూర్తి ఉత్తరువు గావించెను.

బర్లిన్‌పై 72 వ దాడి

ఫ్రాన్సు బెల్జియములందలి లక్ష్యాలపై బాంబులు

లండన్, ఆగస్టు 20:—

విమానమంత్రివర్గ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

నిన్నరాత్రి బ్రిటిషు బాంబువిమానాలు బర్లిన్‌లోని లక్ష్యాలపై దాడిచేసెను. ఇది బర్లిన్ నగరంమీద 72 వ దాడి.

పోరాటవిమానాలు ఫ్రాన్సులో శత్రువావలను బాంబుచేసెను. ఒక మందుగనులుతుడిచే నావ, ఒక చిన్న పడవ మునిగెను. మరొక పడవ నిప్పంటుకొనెను.

ఇతర విమానాలు ఫ్రాన్సు, బెల్జియములలో రైల్వేలక్ష్యాలను, విమానాశ్రయాలను బాంబుచేసెను. ఒక మిత్రవిమానం తిరిగిరాలేదు.

మిత్రపోరాట విమానాలు బాంబర్లు తండోపతండములుగా శుక్రవారం మధ్యాహ్నం ఇంగ్లీషు ఛానెలు దాటి జర్మను ఆక్రమిత దేశాలపైకి దాడివెళ్లెను. విమానాలధ్వని వినిపించుట ఆగిపోగానే డోవరు జలసంధికి ఆవలనుండి పెద్ద ఫిరంగులశబ్దము వినవచ్చెను. కోస్తా పట్టణాలలో యింద్లు కదిలిపోయెను. కొన్ని మిత్రవిమానాలు తిరిగివస్తుండగా మరికొన్ని బయల్దేరి వెళ్లుచుండెను.

ఫాగియావై బాంబులు

కైరో, ఆగస్టు 20:—

అనేక లిబరేటరు బాంబర్లు ఫాగియా రైల్వే యార్డుమీద పగటివేళ జయప్రదముగా దాడిసాగించెనని మధ్యప్రాచ్య ఆర్. ఏ. ఎఫ్. ప్రకటన తెలిపెను.

ఇటాలియను ప్రకటన

రోమ్, ఆగస్టు 20:—

నిన్నటిరోజున మిత్రవిమానాలు సాలెర్నో ఫాగియాలపై జరిపిన దాడులూలమున తమకు అపారనష్టం చేకూరెనని నేటి ఇటాలియను ప్రకటన తెలుపుచున్నది.

దక్షిణఇటలీ ఆక్రమణ ముఖ్యము

మిత్రమండలి యుద్ధతంత్రం: అలెగ్జాండరుసేనాని వివరణం

లండను, ఆగస్టు 20:—

మిత్రసేనాని అలెగ్జాండరు సేనాని ఇట్లు చెప్పెను. "జర్మనీని చుట్టు ముట్టు ప్రయత్నములో ఉన్నాము. ఇటలీ మూకు లొంగిపోయిన మేము అతి త్వరగా జర్మనీలో ప్రవేశించగలము. కనుక తనపాటు తప్పుటకై వీలైనంతవరకు ఇటలీచేత మాతో యుద్ధము చేయించుటకు జర్మనీ పాటుపడును. జర్మనులు ఇటలీ కోస్తాప్రాంతముల రక్షణకు పూనుకొనజాలరు. అందుకు చాలా వరకు ఇటాలియను సైనికులనే వినియోగింతురు.

జర్మనులు దక్షిణ ఇటలీని ఖాళీచేసి ఉత్తరఇటలీకి వెడలిపోవుచో బాల్కను దేశములలోనున్న తనసేనలను తనదేశమునకు పంపివేయవలసినదని ఇటాలియనుప్రభుత్వము జర్మనీని కోరగలదు. దక్షిణఇటలీని మిత్రమండలిఆక్రమించినచో, పడమటిదిక్కున ఫ్రాన్సు దక్షిణభాగమును తూర్పుదిక్కున గ్రీసు మొదలగు బాల్కను దేశములును దాని అందుబాటులోనికి వచ్చును. కనుక దక్షిణ ఇటలీ ఆక్రమణము ముఖ్యతమము."

బ్రిటనులోని మిత్రసేనలకు సేనాని

బ్రిటనులో గుమిగూడియున్న మిత్రమండలిసేనల కన్నటికి ఒక సేనానిని నియమింపగలరని లండనులోని సైనికవ్యవహారజ్ఞులు చెప్పిరి. "ఇప్పుడు యూరోపుపై దండెత్తు ఉరవడి, రష్యాను సంతృప్తిపరచును. రెండవరంగం కావలెనని రష్యా తెలుపుచుండిన కోరిక సఫలమగును. మిత్రమండలి పెద్దఎత్తు ఎత్తుచున్నదని మాకు తెలియును, శత్రువుకు తెలియును." అని నారనిరి.

క్విబెకు సమావేశ నిర్ణయ ఫలితంగా యూరోపుపై మిత్రమండలి దండెత్తునని యూహియైనది. దక్షిణ యూరోపులోని ఇటలీ యును పశ్చిమ యూరోపుప్రాంతమును ఏకకాలమునదండయాత్రకునురి కావచ్చుననియు యూరోపులో తదితర భాగములలో గూడ సమరజ్వాలలప్పుడే ప్రజ్వరిల్ల వచ్చుననియు జర్మనులతేడియో చెప్పినదానినిబట్టి తెలియవచ్చుచున్నది. ఈ ఆదివారం లోపుగానే అట్లు జరుగుననికూడ వారూహించుచున్నారు. వారు గైకొనుచర్య విధానము అట్టికలవరపాటునే సూచించుచున్నది.

ఫ్రాన్సుప్రజల కృతజ్ఞత

ఫ్రాన్సులో ఫ్రెంచిప్రజలెవ్వరు ఆయుధములు ధరించరాదనియు ఆగస్టు 24 వ తేదీలోగా తమవద్దనున్న ఆయుధములను తెచ్చి సమర్పించనిచో మరణదండనకు పాత్రులుకాగలరనియు జర్మను అధికారులు ఉత్తరువుచేసిరి. ఫ్రాన్సువందంతటను ఆయుధసామగ్రి నిలువలుకలవు. మిత్రవిమానములు చాలాసార్లు ఫ్రాన్సుపైవచ్చి జర్మనులకు తెలియకుండ ఆయుధములను ఫ్రెంచివారి ఉపయోగం నిమిత్తం క్రిందకు పడవేసెను. ఫ్రాన్సుపై మిత్రసేన దుడెత్తినచో ఫ్రెంచివారీ సామగ్రిని ఉపయోగించి జర్మనులకు ఎదురు తిరుగకుండ నివారించుటకు ఈ ఉత్తరువు అవసరమయ్యెను. ఉత్తరువును ఫ్రాన్సులోని జర్మను సైనికాధికారియు విచీ ప్రభుత్వాధికారియు కలసి ప్రకటించిరి.

యూరోపుకు ఒక్క వైపునుంచి మాత్రమే దెబ్బ తగులదు

జర్మను ఆక్రమితమగు యూరోపుపైన ఒక్కవైపునుండి మాత్రమే దెబ్బకొట్టుటకు క్విబెక్ సమావేశములో నిశ్చయమయ్యెనని తలచుట పొరపాటు. యూరోపుపైకి రెండు మూడు వైపులనుండి మిత్రమండలి విజృంభించును. పడమటి యూరోపుపై వెంటనే దండెత్తును, దక్షిణ ఇటలీని నౌకా విమాన బలములవల్లను సైనికబలములవల్లను క్రమంగా లొంగదీయు ప్రయత్నమును ఆలోగా సాగించుచుండును, అని రాయిటరు ప్రత్యేక విలేఖరి సూచించుచున్నాడు. ఇటలీదేశపు దక్షిణ అగ్రమునుండిశత్రుసేనలు త్వరలో వెడలిపోవుటో లేక అచ్చట చిక్కుపడిపోవుటో తప్పదు. ఇటలీ రక్షణలుఇప్పుడు రెండు జర్మను టాంకు డివిజనుల చేతిలోను నాలుగు జర్మను కాల్బల డివిజనుల చేతిలోను ఉన్నవి.

చర్చలు మంగళవారముతో ముగియును

క్విబెకు, ఆగస్టు 20:—

క్విబెకులో చర్చలు రూజ్వెల్టు సమావేశము మంగళవారముతో ముగియును.

(2 వ పేజీ చూడుడు)

లిపారి మిత్రసేనలవశం: ఇటలీదాడికి అంకురార్పణ

ఉత్తరాఫ్రికా, ఆగస్టు 20:—

ఇటలీకి దక్షిణమును సమీపంగా ఉన్న అయోలియను దీవుల సమూహంలో చేరిన రెండు పెద్దదీవులు (1) లిపారి దీవియున్నూ, (2) స్ట్రాంబోలీ దీవియున్నూ అమెరికనుసేనచే ఆక్రమించబడెను. అమెరికనుసేన కొంత యుద్ధనావలలో ఆలంకలమీదకు దండెత్తిపోయి ఆక్రమించెను. ఈ రెండు పెద్దదీవులను ఆక్రమించుటవల్ల అయోలియను ద్వీపసమూహ మంతయు మిత్రమండలి వశమైనదని భావించవలెను.

ఉత్తరాఫ్రికా, ఆగస్టు 20:—

ఇటలీకి దక్షిణమున సమీపంగా ఉన్న అయోలియను దీవుల సమూహంలో చేరిన రెండు పెద్దదీవులు (1) లిపారి దీవియున్నూ, (2) స్ట్రాంబోలీ దీవియున్నూ అమెరికను సేనచే ఆక్రమించబడెను. అమెరికను సేన కొంత యుద్ధనావలతో ఆలంకలమీదకు దండెత్తిపోయి ఆక్రమించెను. ఈ రెండు పెద్దదీవులను ఆక్రమించుటవల్ల అయోలియను ద్వీపసమూహ మంతయు మిత్రమండలి వశమైనదని భావించవలెను.

లిపారిదీవులలోనివారు ఫాసిస్టు ప్రతికూలురు

లండను, ఆగస్టు 20:—

మెస్సీనా జలసంధికి చాలా సమీపంగా ఇటలీ దక్షిణాగ్రమునకు చాలా చేరువగా సిసిలీకి సమీపంగా ఇటలీ పశ్చిమకోస్తాకు 40 మైళ్లదూరంలో లిపారీదీవులు కలవు. మనులోనీయొక్క ఫాసిస్టు ప్రభుత్వపద్ధతిని తిరస్కరించి ధిక్కరిస్తూ ఉండేటటువంటి వారు శిక్షింపబడి ద్వీపాంతరవాసశిక్ష విధింపబడి యీ లిపారీదీవులకు గత 20 సం॥ నుండియు పంపబడుచున్నారు. ఇచట వందలకొలది ఫాసిస్టు ప్రతికూలులు నిర్బంధితులై యున్నారు. వారికి దినబత్తెముక్రింద మనిషి 1 కి రోజుకు స్వల్పమొత్తము (కొలదిలిరు) (లైరు అనేది ఇటలీనాణెము) శాంక్షనుచేయబడుచున్నది.

విదేశాలలో ప్రచారము

నలుగురు భారతీయుల నియామకము

న్యూ, ఢిల్లీ ఆగస్టు 20:—

భారతదేశ యుద్ధ ప్రయత్నం విషయమై అమెరికా, బ్రిటనులలో నుపన్యసించుటకు 8 మందిని పంప సంకల్పించియుండిరి. వీరిలో అమెరికాలో నుపన్యాసము లిచ్చుటకు ఈ క్రింది నలుగురిని నియమించిరి. కేంద్ర శాసనసభ్యుడగు గయాజుద్దీన్, పత్రికా రచయిత యగు సర్ శ్రీనివాసశర్మ, బొంబయి ఎసెంబ్లీసభ్యుడును, నిమ్నజాతులనాయకుడు నగు భోలు, సం॥ రా॥ జాతీయ యుద్ధరంగ నాయకుడు మిస్రాగారలు. వీరు అమెరికాలో ఉపన్యాసములిచ్చి బ్రిటనువెళ్లెదరు. బ్రిటనులో ఉపన్యాసములిచ్చువారిని త్వరలో నిర్ణయించెదరు. బ్రిటను వెళ్లువారు ఆదేశములో పని ముగిసినమీదట అమెరికా వెళ్ళెదరు. ఈ ఉపన్యాసములు 8 మాసముల పర్యంతము జరుగును.

ఇటలీ దండయాత్ర కిది అంకురార్పణ

ఇదివరలో పాంటిలేరియా దీవిని మిత్రసేనలు ముందుగా ఆక్రమించిన పిమ్మటనే సిసిలీ మీదకు సులభంగా దండయాత్ర సాగింపబడెను. కనుక అదేవిధంగా ఇప్పుడు లిపారీదీవులను ఆక్రమించుట ఇటలీపై దండయాత్ర సాగించుటకు పూర్వము నాందీ ప్రస్తావనగా భావించవచ్చును. ఈ దీవులనుంచి ఇటలీ కోస్తా మీదకు మిత్రసేనలు దిగవచ్చును.

గాంధిజీ వుద్దేశం తెలియాలి

ప్రభుత్వ విధానము సర్ సప్రూ ఖండన

లండన్, ఆగస్టు 20:—

ఇటీవల గాంధిమహాత్ముడు హోండిపాట్టెమెంటువారితో గావించిన ఉత్తరప్రత్యుత్తరములను ప్రకటింప నిరాకరించినందులకు ఇండియా ప్రభుత్వమువారిని, ఎమెరీగారిని తీవ్రముగా విమర్శించుచు సర్ తేజబహద్దూర్ సప్రూగారు గావించిన ప్రకటనను నేడు మాంచెస్టరు గార్డియను పత్రిక ప్రచురించెను.

సప్రూగారిట్లు వ్రాయుచున్నారు:—కామన్సుసభకు బాధ్యుడైన ఎమెరీగారు పార్లమెంటువారియెడల నితో అమర్యాదగా యెట్లు ప్రవర్తింపగలడు? రాజ్యాంగ విషయములలో తమకుగల తుది బాధ్యతను కామన్స సభవారు వదలుకొన బోవుదున్నారా? ఇంతమంది రాజకీయవేత్తలు బందిఖానాలో నుండగా, ఇతర నాయకుల సమావేశములు జరుపవలెననే సలహానిచ్చుట హాస్యాస్పదముగా నున్నది. గాంధిగారి అభిప్రాయము తెలిసికొనుహక్కు మాకుగలదు. కాని ఎమెరీగారును, ఇండియా ప్రభుత్వమువారును మాకెట్టి యవకాశము లేకుండా చేసిరి. భారతదేశచరిత్రలో యిటీవల యింతవైపరీత్యమెన్నడును జరిగియుండలేదు. మిత్రులెవరో, శత్రులెవరో యెంతమాత్రము విచక్షణ చేయజాలని ప్రస్తుత ప్రభుత్వముపై నాకు జాలి కలుగుచున్నది."

రాజగోపాలాచారిగారి విజ్ఞాపన

భారత జాతీయవాదులు అక్షరాజ్యములకు అనుకూలముగా నున్నారని బ్రిటిషువారూహించుట తప్పని స్పష్టము చేయుటకుగాను భారతీయులందరు ఏకము కావలెనని శ్రీయుత రాజగోపాలాచారిగారు గావించిన విజ్ఞాపనము నేడు 'డెయిలీ వర్కరు' పత్రికలో ప్రకటింపబడినది.

బల్లారిలో ఆంధ్రమహాసభ సమావేశము

అన్నిసౌకర్యముల నొసగ కలెక్టరు వాగ్దానము

బల్లారి, ఆగస్టు 19:—

నిన్న, ఆంధ్రమహాసభ ఔమనివారణ స్థాయిసంఘసభ్యులు బల్లారి జిల్లాకలెక్టరు గారిని సందర్శించి, తమకు వలయు సదుపాయములను వివరించిరి. గౌ॥ బెజవాడ రామచంద్రారెడ్డి, సి. ఐ, ఇ., వెన్నేటి సత్యనారాయణ, నరసింహదేవర సత్యనారాయణ జి. తిమ్మప్ప, పి. వెంకటసుబ్బారావుగార్లు ఔమనివారణ కార్యక్రమమును నివేదించిరి.

కలెక్టరు ఫ్రేజరుగారు సావధానముగా విని, గవర్నమెంటువారు లోగడ ఔమపీడితుల వస్త్రదానమునకై ఇచ్చిన రూ 50,000 లతో తాము 24 మకాములలో జనులకు వస్త్రదానము చేసెదమనియు, మిగిలిన 6 ఔమకేంద్రములలో ఆంధ్రమహాసభవారు వస్త్రదానము జరిపించవలెననియు చెప్పిరి.

ఈ కేంద్రము లెవ్వనగా:—(1) ఉద్దేహాళు, (2) పెద్దకడబూరు, (3) చిలకలడోణ, (4) కొక్కిరచేరు, (5) నెరూకల్లు (6) కురుగోడు. ప్రతికేంద్రములోను సగటున 6,000 మంది కూలీలు ఉన్నారని తెలియుచున్నది.

మహాసభ సమావేశం

అక్టోబరునెలలో బల్లారిలో జరుగనున్న ఆంధ్రమహాసభ సమావేశానికి అన్నిసౌకర్యములు కలుగజేయ కలెక్టరుగారు అంగీకరించిరి

నిన్న సాయంత్రము స్థాయిసంఘవర్గము వారు కురుగోడు పరిసరములలోనున్న రెండు ఔమనివారణ కేంద్రములను చూచిరి. జనులతో ప్రసంగించితిమనియు, వైద్యసహాయమునకు అవసరమెక్కడు పొడగట్టినదనియు వెన్నేటి సత్యనారాయణగారు మా విలేఖరితో నిన్నరాత్రి మకాములనుండి మరలి వచ్చినపిమ్మట చెప్పిరి.

ఈసభ్యులు సహకారసంఘాల డిప్యూటి రిజిస్ట్రారుతో కలసి మాట్లాడిరి.

నేడుదయము స్థాయిసంఘమువారు ఆదవానికి వెళ్లిరి.

హంగరీకి జర్మను వత్తిడి

10 డివిజనుల సైన్యం పంప సమ్మతించెను

ఇస్తాంబుల్, ఆగస్టు 20:—

రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాస్తున్నాడు.

హంగరీ ప్రధాని ప్రతికూలముగా నుండినప్పటికిని జర్మనుల కోరికప్రకారం 10 డివిజనుల సైన్యమును పంపుటకు హంగరీ ఒప్పుకొన్నదని యిక్కడ అందిన వార్తలుబట్టి తెలుస్తున్నది. జర్మనుల పట్ల అభిమానులగు యిద్దరు క్యాబినెటు సభ్యులు తాము రాజీనామా నిచ్చునట్లు బెదిరించి ప్రధానికి వత్తిడికలుగకేసిరి. ఈ 10 డివిజనులలో 8 డివిజనులు తూర్పురంగానికి పంపబడును.

బాల్కను కార్యాలయానికి హంగరీ యుద్ధ మంత్రి ఆగమనం

హంగరీ యుద్ధమంత్రి కలనలు జనరలు వాన్ జాడే గారు హిట్లరు ప్రధాన కార్యాలయానికి వచ్చారనిన్నీ హిట్లరు ఆతనికి వెంటనే దర్శన మిచ్చెననిన్నీ జర్మను ఓవర్సీస్ వార్తా సంఘము వెల్లడించెను.

డెన్మార్కులో జర్మనుల పట్ల ప్రాతికూల్యం

లండన్, ఆగస్టు 20:—

ఇటీవల కొన్నాళ్లుగా డెన్మార్కులో జర్మనులపట్ల ప్రాతికూల్యము అలజడి ఎక్కువై యున్నట్లు స్వీడిష్ రేడియో చెలుపుచున్నది. ఫెయిన్ ద్వీపంలో అల్లరులు సంభవించెను. అనేక జిల్లాలలో ఎమర్జెన్సీ స్థితి ఏర్పడినట్లు ప్రకటింపబడినది. ఈ పరిస్థితులను చర్చించుటకు డేనిషు పార్లమెంటు సభ్యులు కోపెన్ హేగానకు అత్యవసరముగా ఆహ్వానింప బడ్డారని కూడా తెలుస్తున్నది.

నార్వేపై దండయాత్ర: సాధ్యాసాధ్యాలు

నార్వేపై మిత్రమండలి దండయాత్ర చేసేందుకు సాధ్యాసాధ్యములను గురించి, నార్వే దండయాత్రవల్ల ప్రయోజనాన్ని గురించి చర్చిస్తూ పి. యం. అను అమెరికనుపత్రికలో ఈ క్రిందివ్యాసం ప్రచురించబడింది.

నార్వేదేశ ప్రజలు జర్మనులను తమ దేశంనుంచి పారదోలవలెననే ఆసక్తితో ఉన్నారు. ఈసంవత్సరమే ఆపని జరుగుతుందని అంచనా వేసుకుంటున్నారు.

యీ సంవత్సరం ఆ పని నెరవేరకపోతే, వారికి ఆశాభంగం కలుగుతుంది.

నార్వేదేశం హిట్లరుయొక్క ఆక్రమిత రాజ్యాలన్నింటిలో ఉత్తరంగా ఉంది. నార్వేను తిరిగి ఆక్రమించుకోడానికి మిత్రమండలి చాలా సైన్యాన్ని వినియోగించాలి. చాలా ఫిరంగులను ప్రయోగించాలి. ఈ కష్టనష్టములను భరించి నార్వేను తిరిగి ఆక్రమిస్తే అందుకు తగిన ఫలితం ప్రయోజనం ఉంటుందా? నార్వేదేశముంతా తిరిగి మిత్రసేనలు ఆక్రమించినందువల్ల జర్మనీకే చాలా సమీపంగా మిత్రసేనలు చేరగలవా? నార్వేదేశాన్ని ఆక్రమించినప్పటికీ, ఇప్పుడు ఇంగ్లాండు నుంచి జర్మనీకి ఎంతదూరం ఉన్నదో నార్వేనుంచి జర్మనికి కూడా అంతదూరమే ఉంటుంది.

కాని అంతమాత్రం చేత యీ శరదృతువులో నార్వేలో మన మిత్రసేనలు దిగుటకు ప్రయత్నించవనుటకు వీలులేదు. శత్రుసేనలను అన్యాయత్త మొనర్చుట కొరకై నార్వే దండయాత్ర సాగింపబడవచ్చును. కాని, అసలైన పెద్ద దండయాత్ర మరొకవైపున సాగింపబడుతూ ఉంటుంది.

ఆకస్మిక దండయాత్రలు జరగాలి

ఉత్తర ధృవసమీపంగా ఉన్న యీ ఉత్తర రాజ్యంలో సూర్యుడు ఇప్పుడు 24 గంటల కాలమున్నూ ప్రకాశిస్తూనే ఉంటాడు. అందువల్ల మిత్రమండలి సేనలు చీకటి వేళలందు మరుగుగా ఆకస్మికంగా నార్వే రేవులందు దిగవలెనంటే అట్టిదిప్పుడు సాధ్యంకాదు. కనుక శరదృతువు రావాలి. అప్పుడు పొగమంచు బాగా ఆవరిస్తుంది. పెక్కు గంటలకాలం ఏకతీరుగా చీకటి ఉంటుంది. మిత్రసేనల దండయాత్ర ఆకస్మికంగానే జరగాలి. అదిన్నీ చీకటిమరుగున జరగాలి. నార్వేకోస్తా 8వేల మైళ్ల పొడుగున విస్తరించిఉన్నది ఎంతసమర్థంగా బందోబస్తులు చేసినప్పటికీ, ప్రతిమైలు పొడుగునవను సేనలు గస్తీతిరుగుచుండుట అసంభవం. నార్వే కోస్తామీదకు మిత్రసేనలు దండయాత్ర సాగించి ఆక్కడి దిగినవనే వార్తరాగానే, ఆ దండయాత్ర జరుగు దేశాన్ని ఆక్రమించుటకు కొద్ది శత్రువు సరాకర్షించుటకో అప్పుడే బోధపడగలదు.

(4 వ పేజీ చూడుడు)

ఫెడరల్‌కోర్టు అధికారవిస్తరణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 20:—

ఫెడరల్‌కోర్టు అధికార విస్తరణమునకు అనుమతించుచు ఇండియామంత్రి గావించిన ఉత్తరువు ఇండియాప్రభుత్వమువారికి చేరెనని తెలియుచున్నది. ఇందుకుగాను కేంద్ర శాసనసభ శాసనము గావింపవలసియున్నది. ఇండియామంత్రి అనుమతిని అమలుచేయు బిల్లు రాబోవు కేంద్రశాసనసభలో ప్రతిపాదింతురో లేదో యింకను తెలియలేదు. ఈ విషయము చాలావరకు క్రొత్త ప్రధానన్యాయమూర్తి వైఖరిపైనను, లా మెంబరు వైఖరిపైనను ఆధారపడియుండునని లాబీ సంభాషణలవల్ల తెలియుచున్నది.

నవంబరులో కేంద్రశాసనసభ సమావేశముండదు

నవంబరులో కేంద్రశాసనసభ సమావేశము జరుపు ప్రభుత్వమువారు సంకల్పించియుండిరి. కాని ప్రస్తుత సమావేశము దీర్ఘకాలము జరుగుటచే నవంబరు సభజరుపు సూచనను ప్రభుత్వమువారు విడనాడవచ్చునని లాబీ సంభాషణలవల్ల తెలియుచున్నది. (స్వ వి.)



ఎందులకో మీకు తెలుసు—

పీక్ ఫ్రీన్సు బిస్కట్లు, క్రిస్పుబ్రెడ్ యెందుకు దొరకడంలేదో మీకు తెలుసును. యుద్ధం మూలానే! విజయం మనదేనని మన కెంత దృఢ నమ్మకం గలదో, శాంతి స్థాపన కావడంతోనే రుచికరమైన యీ బిస్కట్టులను క్రిస్పుబ్రెడ్డును మీకు పంపగల మని మా కంత నమ్మకం గలదు.

PEEK FREAN
ENGLISH BISCUITS

ప్రకటన

అన్నిరకాల పేపర్లు, బాండ్లు, లెడ్జర్లు, కలరుస్లేజు, స్ట్రాబోర్డులు, రాట్లు వగైరాలకు మాకు వ్రాసి తెలిసికొనుడు.
పి. ఎస్. నంజప్ప చెట్టి అండ్ సన్సు, 2/34, మింటు స్ట్రీట్, పి. టి. మద్రాసు.

"ఆరోగ్యము - ఆహారము"
తప్పక చదవాల్సిన పుస్తకం
265 పేజీలు రు. 0-12-0
రచయిత-డా॥ పైండా వెంకటరమణమూర్తి
M.B.Ch.B (EDIN), Capt.A.I.R.O.
రామమోహన్ & కో, కాకినాడ.

కావలెను

బెజవాడ మునిసిపాలిటీ

బెజవాడ మునిసిపాలిటీకి పైప్ లైను ఫిట్టర్లు కావలెను. 5-1-1938 వ తేదీగల జి. ఒ. నెం. 19 లో నిర్దేశించిన యోగ్యతలుగలవారే దరఖాస్తు పెట్టుకొనవలెను. దరఖాస్తులు 30-8-43 లోపల చేరవలెను.
కమీషనరు.

నోటీసు

నర్సాపురం సబ్ జడ్జి కోర్టులో
O. P. 30/1943.

Between,

పిటిషనర్లు:—1. బొండాడ వెంకట్రాజు గుప్త 2. యీ వెంకటలక్ష్మీనరసింహ గుప్త, 3. ఈ వెంకటరాధారమణగుప్త, 4. ఈ వెంకటరాధారత్నప్రసాదగుప్త, 5. యీ వెంకటమోహనాజీగుప్త, 3 to 5 పిటిషనర్లు మైనర్లు అయినందున సం॥ 1-వ పిటిషనరు, 6. యీ వెంకటరత్నవతి.

and

రెస్పాండెంట్లు:—Nil.

ఈ నెంబరున పిటిషనర్లు ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు తహవేలు లేక బొండాడ వెంకటరత్నంగారిపేర insure చేయబడిన Insurance Policies amounts ను realise చేయునిమిత్తం Succession certificate దయచేయించమని పిటిషను దాఖలుచేసినారు. అందు పై నన్న నోటీసు నిమిత్తమున్ను ఆంధ్రపత్రిక పేపరులో ప్రచురణచేయుటకున్ను 5-10-1943 సంవత్సరం తేదీకి వాయిదా వేసినారు. కాన సదరు పిటిషనుపైన ఆక్షేపణలను తెలియచేయగోరేదువారు ది 5-10-1943 సం॥రం తేదీని స్వయముగా కాని ప్లీడరుద్వారా కాని నర్సాపురం సబార్డినేటుజడ్జి కోర్టువారి యెదుట సరిగా పగలు 11 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలియచేసుకోవలయునని ఇందు మూలముగా తెలియచేయడమవుచున్నది.

షెడ్యూలు

1. National Insurance Life Insurance Company Limited Calcutta Policy No. 51281 M. E. dated 24-11-1941 Amount Original ... Rs. 1000/-
2. The Andhra Insurance Company Ltd., Masulipatam Policy No. 8127 dated 11-6-1934 with profits ... Rs. 2000/-
3. The Jupiter General Insurance Company Ltd., Bombay Policy No. 13039 dated 28-10-1942 Amount Original Rs. 1000/-

నర్సాపురం 19-8-43. } విశ్వనాథం మల్లికార్జున రావు,
పిటిషనర్లతరపు ప్లీడరు.

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ లివరులో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహింపనియెడల, మీరు తిన్న ఆహారము తేర్పడము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దేహమంతయు విషమయమై నీరసము నిస్సత్తువ యేర్పడి ప్రపంచము దుర్భరముగా తోచును.

భేదిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు కదిలినంత మాత్రమున అస్వస్థత లొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు సూత్రలు ఉపకరించును. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను ప్రత్యేకప్రభావమును అద్భుతముగా పనిచేయును. యెంతో ప్రాచీన కాలపు మీద కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడి. ఇతర నుండులను వాడవద్దు.

CARTER 27

గంటలపంచాంగం

స్వభాను సం॥ శ్రావణ బ॥ సప్తమి
1943 సం॥ ఆగస్టు 22 ఆదివారం

ఆ॥ సమ 2-56 భర ఉ 10-58 వర్జ్యం రా 11-8 ల 12-46 కు. స్మార్తమాధ్వ శ్రీకృష్ణజన్మాష్టమి.

బ॥ అష్టమి ఆగస్టు 23 సోమవారం

సో॥ అ మ 2-49 కృత్తి॥ ఉ 11-22 వర్జ్యం తె 4-4 ల 5-44 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ బ॥ షష్ఠి
శనివారము

యుద్ధవ్యూహము - రష్యా

కెనడాయందు ఆంగ్లో-అమెరికను సైనికాధికారుల సంప్రదింపులు ముగింపునకు వచ్చుచున్నవి. దీనితో యూరపుపై దండయాత్రకు గూడ ముహూర్త మాసన్నమైనటుల మిత్రవార్తాసంఘములు ప్రపంచము నందంతను వార్తల ప్రసరింపజేయుచున్నవి. ఐరోపాలో మిత్రసేనలు దిగుటకు నాలుగైదు రోజులకంటె ఎక్కువ కాలము పట్టదని మరి కొందరు జోస్యము చెప్పుచుండిరి. సిసిలీ యుద్ధము ముగిసినపిదప నచటి మిత్రసేనలు ఇటలీపై దుముకుటకపుడే సిద్ధముగ నున్నవి. ఐరోపా పడమటి తీరమునందు దిగుటకు, ఇంగ్లాండునందు నెలల తరబడి గ లక్షలకొలది బలము సంసిద్ధముగ నిలచియున్నది. ఐరోపా ఆగ్నేయ భాగమున బాల్కనులపై కురుకుటకు, మధ్యప్రాచ్యమున బ్రహ్మాండమగు సైన్యము వేచియున్నది. విమానబలమునందును, ఆయుధ బలమునందును గూడ ఆంగ్లో-అమెరికను బలములు, అక్షరాజ్యముల నెంతయో కాలము క్రిందనే వెనుకకు ద్రోక్కినవి. కనుక, ఆంగ్లో-అమెరికను నాయకులు నిశ్చయించుకొనునో, పై ప్రాంతమునుండి ఐరోపాయం దేభాగముపై నైనను పడి హిట్లరు దుర్గమును శిథిలమొనర్పగల్గుటకు సందియము లేదు.

అయినను నాజీ బలములు రష్యాయందును ఇతర రంగముల యందును నష్టమై దుర్బలమై పోయినను గూడ శిథిలము గాలేదు. వాని కింకను కొంతకాలము వరకైనను ఆంగ్లో అమెరికను దాడిని నిరోధించుటకు శక్తిగలదు. అందుచే సంగ్రామమును సాధ్యమైనంత త్వరలో ముగించుకొనవలెనన్నచో ఆంగ్ల-అమెరికా ప్రభుత్వములు సోవియటు ప్రభుత్వమును గూడ తమ ఆంతర్యములోనికి గైకొని, సమగ్రమగు సంగ్రామ వ్యూహమును నిర్ణయించుకొనిననే గాని విజయ మంతత్వరితముగ సాధ్యము గాదు. అట్టి సమగ్ర వ్యూహమును కుదుర్చుకొనుట కింతవరకును మిత్రరాజ్యములు ప్రయత్నింపక పోవుట శోచనీయము. క్విబెక్ సందిపుడు జరుగుచున్న సంప్రదింపులకు స్టాలిను ప్రధాని నాహ్వానించిరనియు కారణాంతరములచే నాతడు రాజాలకపోయె ననియు, ఇంగ్లాండు, అమెరికాలయం దిటీవల దెలిపియుండిరి. కాని, తమకెట్టి ఆహ్వానమును రానేలేదని సోవియటు అధికారులు స్పష్టముగ వెల్లడించిరి. కనుక క్విబెక్ సమాలోచనలయందు రష్యను ప్రతినిధి లేకపోవుటకు ఆంగ్ల - అమెరికా ప్రభుత్వములా హ్వానము నంపకపోవుటయే కారణ మని తలంచుట తప్పు గాదు. "యుద్ధము - కార్మికులు" అను రష్యను పత్రిక ఇపుడు సమష్టిసమావేశముకంటె, ఆంగ్లో-అమెరికను నాయకులు ముందుగా నాలోచించి నిర్ణయముల నొనర్చుకొని, పిమ్మట తమ ప్రతినిధులద్వారా సోవియటు ప్రభుత్వముతో సమాలోచన మొనర్చు పద్ధతియే యుచిత మని భావించుచున్నటులున్నది. క్విబెక్ సమావేశమునకు స్టాలిను నాహ్వానింపకుండ, అచట గావించుకొనబడిన నిర్ణయముల గురించి సోవియటు అధికారులతో సంప్రదించుటకు బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెనును మాస్కోకు పంపదలచుట కింకొక యర్థము గనుపింపదు.

దీనిని నాజీనాయకులు మిత్రమండలిలో విభేదముల కల్గించుటకుపయోగించుకొనుచున్నారు. ఆంగ్లదేశముతోడను అమెరికాతోడను "న్యాయ మగు సంధి"కి అక్షరాజ్యములు సిద్ధముగనే యున్న వనియు, ఆంగ్లో-అమెరికను నాయకులందుకు అంగీకరింపక బిగువుచేసినయెడల, అక్షనాయకులు తమ దృష్టి నింకొకవైపునకు ద్రిప్పవలసియుండు ననియు నాజీ ప్రచారశాఖ అమెరికా ప్రజలకు మొన్నగావించిన ప్రకటనయే ఇందుకు నిదర్శనము. అవసరమగుచో, రష్యాతోయుద్ధము విరమించి సంధిచేసుకొని పిమ్మట తన శక్తినంతను ఆంగ్లో-అమెరికను దండయాత్రను నిరోధించుటకు పయోగింపవలెనని నాజీ నాయకుల ఉద్దేశము గావచ్చును. తనకంత ద్రోహముగ ప్రవర్తించిన నాజీ జర్మనీతో, సోవియటు ప్రభుత్వము సంధికొడంబడుట అసంభవమను విషయము నిజమే. కాని, ఐరోపాదేశముల పునర్నిర్మాణసమస్యల గురించి సోవియటు రష్యాకును-ఆంగ్ల - అమెరికాప్రభుత్వములకును ఇంకను ఏకీభావము కుదురలేదను విషయమును మరచుటకు వీలులేదు. సోవియటు రష్యా బాల్టికు రాష్ట్రములను వాంఛించుచున్నది. పోలండున సగభాగమును గోరుచున్నది. బెస్సరేబియా తనకే రావలెననుచున్నది. బల్గేరియా, యుగోస్లావియా, జెకోస్లావియా మొదలగు స్లావు జాతీయ రాష్ట్రములయందు తమకు పలుకుబడి యుండవలెనను రష్యను విధానమును మార్పు జరుగలేదు. బ్రిటను అమెరికాలు వీని నెంతవరకంగీకరించునో సందియము లేదు. రష్యాను ఖాళీ చేసి ఈ విషయములలో సోవియటు వాంఛల పూర్తిగ సఫలపరచుచో, రష్యా, సంధికి అంగీకరించి అనవసర రక్తపాతమును తప్పించుకొనజూచు నని నాజీనాయకుల తలంపు.

అందుచే, జర్మను తంత్రమును భగ్నపరుపవలె ననినయెడల, ఆంగ్లో - అమెరికను ప్రభుత్వములు సంగ్రామ నిర్వహణము నందును, సంగ్రామానంతర ప్రపంచ పునర్నిర్మాణమునందును, వాగ్రూపమునే గాక, ఆచరణయందుగూడ రష్యాను సరిసమాన భాగస్వామిగ నంగీకరించి మన్నింపవలసియున్నది. ఈడెను రష్యాకు దలపెట్టిన రాయబార మీ కార్యమును సాధించినచో, ప్రపంచ శాంతిని సుస్థిర మొనర్చుటకు చాలవరకు తోడ్పడును.

టర్కీలో రష్యను ఆకాశ ఛత్రయోధుల నిర్బంధం

లండను, ఆగస్టు 20:—

ఒక రష్యను విమానము టర్కీ సరిహద్దు సమీపమున క్రింద జారవిడిచిన 6 గురు ఆకాశ ఛత్రయోధులు టర్కీలో దిగారనిన్నీ, వారిని అక్కడ అధికారులు నిర్బంధించారనిన్నీ జర్మను రేడియో యీ రాత్రి దెలిపెను.

శత్రు తిరోగమనమునకు వీలుండదు

ఖార్కావు ప్రదేశమున రష్యనుల చర్యలు

ఫిన్లాండు సేనపై సోవియటు విజృంభణం

మాస్కో, ఆగస్టు 20:—

ఖార్కావులోనున్న శత్రుసేన పారిపోవుటకు ఇప్పుడొక్క నైరృతి దిక్కున మాత్రమే వీలున్నది. అచ్చటి శత్రురక్షణ శ్రేణులను భేదించి ఆ తిరోగమన మార్గమును మూసివేయుటకు గొప్ప సోవియటు సేన బయలుదేరినట్లు రష్యన్ పత్రికయగు రెడ్ స్టారు ప్రకటించెను. జర్మనులిచ్చట అప్పుడే ఇరవై స్థలములను ఖాళీచేయవలసి వచ్చెను.

ఖార్కావు ప్రదేశమున శత్రువు ఖాళీచేసిన స్థలములలో లెబెడిక్ ముఖ్యమైనది.

సుమీపోల్టావాలకొరకు పోరాటము

ఖార్కావుకు నైరృతిదిక్కున పోల్టావాను, వాయవ్యదిశను సుమీని, తమవశము కావించుకొనుటకు సోవియటుసేనలు చాలా శ్రద్ధతో పనిచేయుచున్నవి. యూక్రేను ముఖ్యపట్టణమగు కీవుకు సుమీ పోల్టావాల మీదుగా రైలుమార్గములు గలవు. ఆ రైలు మార్గముల స్వాధీనము, క్రమంగా కీవుస్వాధీనమునకు తోడ్పడును. సుమీకి సోవియటుసేన సరిగా ఎనిమిదిమైళ్ల దక్షిణముననున్నది. సుమీ ప్రాముఖ్యమును గుర్తెరిగిన జర్మనులుదానిని రక్షించుటకు శాయశక్తుల యత్నించుచున్నారు. కాని వారి మనోరథ మీడేరు జాడ కనుపించదు.

క్రొత్త సోవియటుసేనల రాక

ఖార్కావు ప్రదేశమున సమగ్రమగు విజయము సాధించునిమిత్తము రష్యా లోపలిభాగమునుండి సోవియటు సేనయు యుద్ధ సామగ్రియు విశేషముగా వచ్చినదని జర్మను రేడియో వ్యాఖ్యాత చెల్లడించెను.

బ్రియాన్స్కు వంకకు పురోగమనము

మాస్కోరంగ దక్షిణభాగమున బ్రియాన్స్కు నగరము వంకకు సోవియటుసేన ముందుకు జనుచున్నది. నగరమునకు తూర్పునగల నాలుగు గ్రామములను శత్రువులకు నాలుగు కోటలవలె రక్షణగా నుండెను. కాని రష్యను బల ప్రయోగముచేత జర్మనులు కొన్నిగంటలలోనే ఆగ్రామములను వదలిపెట్టవలసివచ్చెను.

స్మాలెన్స్కు రంగం

స్మాలెన్స్కు రంగంలో స్టాస్ డెమెన్స్కుకు నైరృతిగా రష్యనులు యుద్ధముచేసి మరికొంతస్థలమును సంపాదింపగలిగిరి.

ఇతరచోట్లలో దూరమునుండి ఫిరంగి గుండ్ల ప్రయోగం తప్ప పటుతరమైన యుద్ధ మేదియు కొనసాగుటలేదు. నిన్న ఒక్కరోజున 118 జర్మనువిమానములను నేలకు గొట్టిరి.

ఫిన్లాండుసేనపై సంరంభము

రష్యా ఉత్తరపుకొనను కరేలియాలో ఉత్తర దక్షిణములుగా పోవు రైలుమార్గ ముక్కిన కెమికండల్వాల మధ్యగా లూఖీలోనున్న ఫిన్లాండుసేనకు రష్యనుల వల్ల క్రొత్తగా వత్తిడికలుగుచున్నదని జర్మను రేడియో ప్రకటించెను. లూఖీ సోవియటు హస్తగతమైనచో మూర్మాన్స్కు-లెనిన్గ్రాడు మార్గము పరిపూర్ణముగా వారి స్వాధీనములోనికి వచ్చును. బ్రిటనుపంపు ఆయుధ సామగ్రి ఈ మార్గముమీదుగానే రష్యాలోనికి వచ్చుచున్నది.

ఖార్కావుకు 80 మైళ్ల పడమర రష్యనేన

మాస్కో, ఆగస్టు 21:—

ఖార్కావు ప్రదేశమున పట్టుపడిన లెజెడిక్ పట్టణము ఖార్కావుకు 80 మైళ్ల పడమర.

ఖార్కావుకు నైరృతిగా పారిపోవుటకు జర్మను లట్టిపెట్టుకొన్న ప్రదేశము 20 మైళ్ల వెడల్పు. దీని తమసేనతో నింపివేయుట రష్యనుల సంకల్పము.

సాలమోవావద్ద జపాను వారి తిరోగమనం

తంబూయందలి జపానుసేన దుర్గతిలో నున్నది

లండను, ఆగస్టు 21:—

నైరుతి పెసిఫికు మిత్రకార్యాలయ ప్రకటన యిట్లు దెలుపుచున్నది. సాలమోవా విమాన స్థావరంనుండి జపానుసేనలు తొందరగా ఉపసంహరించుచున్నవి. మిత్రసేనలు సాలమోవాను సమీపిస్తున్నవి. తంబూ శిఖరంవద్ద జపానుసేనలకు ఉచ్చు మరింత బిగింపబడుచున్నదని న్యూగినీనుండి వార్త అందెను. జపాను విమానబలం చాలావరకు ఈ ప్రాంతాలలో తగ్గిపోయెను. వారు విమానాలను జాగ్రత్తగా వాడుకొంటున్నారు.

రోం ఖాళీయగుచున్నది

నేనల ప్రభుత్వ కార్యాలయముల నిర్గమనం

మాడ్రిడ్, ఆగస్టు 20:—

రోమన్ కాతలిక్ క్రైస్తవ సరుసీకము గల రోమును అరక్షితనగరముగా చేయనుద్దేశించి ఇటలీ ప్రభుత్వము అచ్చటినుండి వెడలిపోవుచున్నది. సేనను ఆయుధసామగ్రిని తొలగించుచున్నది. మిత్రమండలి రోమును అరక్షితనగరముగా నుర్తించి బాంబులు వేయకుండుటకు ఈ చర్యలు చాలునా, నేరే ఇంకా ఏమైనను ఇటలీ ప్రభుత్వము చేయవలసియుండునా అనుటయే ఇప్పుడు ప్రశ్న.

హైరు ఫ్రాంకో సమావేశం

ముఖ్య సంభాషణలు జరుగును

మాడ్రిడ్, ఆగస్టు 20:—

స్పెయినులో బ్రిటిషు రాయబారియగు సర్ సామ్యూలు హోరుగారు జనరలు ఫ్రాంకోగారితో ముఖ్యమైన సంభాషణలకొరకై యీదినం కొరన్నాకు విమానంలో వెళ్లిరి. స్పెయిను విదేశాంగమంత్రి కౌంటు జార్డానాగారు కూడా ఆసభలో హాజరయ్యెదరు.

బ్రిటిషురాయబారి సర్ సామ్యూలు హోరు, జనరలు ఫ్రాంకోగార్లమధ్య యీ దినం జరుగనున్న సమావేశము బ్రిటిషుప్రతికలయు ప్రజలయు ధ్యాసను విశేషముగా ఆకర్షించియున్నది. యుద్ధములో అతిముఖ్యఘట్టమందు యీ సంభాషణలు జరుగుటయు, వెంటనే హోరుగారు లండనుకు రాకుండుటవల్లను యీ సంభాషణలకు విశేష ప్రధాన్యమివ్వబడుచున్నది.

కొరన్నావద్ద పాజోడ్రీమీరాయందు జనరలుఫ్రాంకోగారి వేసవి బసలో జరిగే యీ సమావేశమునకై హోరుగారు నుమారు 500 మైళ్లు విమాన ప్రయాణంచేశారు.

జపాను విమానవాహక నావలబలం

అమెరికాతో సమానంగా నున్నది

వాషింగ్టన్, ఆగస్టు 20:—

అమెరికా ప్రధాన నౌకానిర్మాణోద్యోగి రియరు అడ్మిరలు డాలిట్ క్లింటన్ రామ్సేగారివాళ్ళ ఒకపత్రికాప్రతినిధుల సభలో యిట్లు ప్రకటించిరి. "ఫెసిఫికులో జపాను విమాన వాహక నావల సంఖ్యాబలం ప్రస్తుతం మన విమాన వాహక నావల బలమునకు సమానముగానే యున్నది.

జపాను విమానబలము గూర్చి అభిప్రాయం దెలుపుతూ యిట్లు చెప్పిరి. 'విమానాలు తయారుచేయు విషయమున జపానుకుగల శక్తిని మనం సరిగా తెలుసుకోలేదనియే నా నిశ్చయం. తమకు నష్టమైన విమానాలను జపానువారు ఆశ్చర్యకరముగా అత్యంత త్వరలో భర్తీచేయ గల్గుచున్నారు.'

జపాను రాయబారితో టర్కీ విదేశాంగమంత్రి సంభాషణ

ఇస్తాంబుల్, ఆగస్టు 20:—

టర్కీ విదేశాంగమంత్రి యం న్యూమన్ మెనెమెన్సి యోగ్లుగారు నిన్నటిరోజున జపాను రాయబారితో దీర్ఘముగా సంభాషించిరి.

జర్మనీ ఆత్మరక్షణ

జర్మనీ సైనిక వ్యవహార వ్యాఖ్యాత వివరణము

లండను, ఆగస్టు 20:—

జర్మనీసైనిక వ్యవహార వ్యాఖ్యాతయగు కెప్టెన్ లడ్విగ్ గారు యిట్లు చెప్పిరి:—

పశ్చిమమున మార్గములు అభేద్యముగా నున్నవి. ఉత్తర ఆఫ్రికా నష్టమగుట శోచనీయమేయైనను, యుద్ధములో జయాపజయములు నిర్ణయించునంతటి ప్రాముఖ్యము దానికిలేదు. శత్రువుపై విజృంభించుటకన్న ఆత్మరక్షణము గావించుకొను పద్ధతి యెక్కువ బలీయమైనదనియు ఇందువలన తమ సేనలలో కొద్దిభాగమును, మాత్రమే ఉపయోగించుకొనుచు సరియైన సమయమువచ్చినప్పుడు శత్రువుపై విజృంభించి జయము పొందరచ్చుననియు క్లాజ్ విట్జుగారు సిద్ధాంతీకరించియుండిరి. 1942 సం॥ శరత్కాలము నుండియు ఈ సిద్ధాంతము ననుసరించియే జర్మనీ యుద్ధము చేయుచున్నది. తూర్పున జర్మను లవలంబించిన పద్ధతులవల్ల, ఈ సంవత్సరము ఎండకాలములో ప్రారంభమైన విజృంభణ రష్యాసైన్యములు క్షయమగు మహాసమరముగా మారినది.

దక్షిణఇటలీ ఆక్రమణ

(1 వ పేజి తరువాయి)

చర్చలలో పాల్గొనుటకై అమెరికా సంయుక్తరాష్ట్రముల విదేశాంగమంత్రియగు కార్డెల్ హుల్ గారు క్విబెకుకువచ్చిరి. చర్చలు రూజ్వెల్టుగార్లు అర్ధరాత్రివరకు సంభాషణలు సాగించుటవల్ల నేడు కొంచెము విశ్రాంతి తీసికొనుటకు తీరిక కలిగినది. లేపు వారు చెయ్యవలసినపని చాలా మిగిలియున్నది వారిద్దరు కలసి పత్రికా విలేఖరుల సమావేశములో ఆఖరుకు ఉపన్యసింతురు.

సమావేశము పూర్తియై బుధవారంనాడు రూజ్వెల్టుగారు ఓటావాకుపోవుట నిశ్చయము. కనడా పార్లమెంటు సెనేటు సభ్యులయెదుట వారుపన్యసించుట బుధవారంనాడే.

రష్యాతో చర్చలు

వాషింగ్టను, ఆగస్టు 20:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి కృష్ణాంతము: "బ్రిటిషు విదేశాంగమంత్రియగు ఈడెనుగారును అమెరికా సంయుక్తరాష్ట్రముల తరపున రూజ్వెల్టుగారు నియమించు ఒక ప్రతినిధియు రష్యాకుపోయి రష్యాతో సంప్రతింపులు జరుపుదురని ఇచ్చట వార్త పుట్టినది. ఇటీవలివరకు బ్రిటనులో రష్యను రాయబారిగా నున్న మెయిస్కీగారు లండనుకు తిరిగిరానున్నారనియు, వచ్చి రష్యా బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములమధ్య చర్చలుఅచ్చటనే కొనసాగుటకు వీలుకలుగజేసెదరనిలండను నుండి వార్తలు వచ్చినవి. లండనులో ఇట్టి సమావేశము జరుగుచో ఈడెనుగారుగాని అమెరికా సంయుక్తరాష్ట్రముల ప్రతినిధి కాని రష్యా పోవలసిన అవసరముండదు.

ఈ రెండిటిలో ఏదిజరుగును అని అమెరికా సంయుక్తరాష్ట్ర తాత్కాలిక విదేశాంగమంత్రియగు సమ్నర్ వెల్సుగారిని అడుగగా ఈ విషయములనుగురించి ఇంతవరకు తమకు నికరముగా ఏమియూ తెలియలేదని బదులుచెప్పిరి. యుద్ధము సాగించుటయందును యుద్ధానంతర సమస్యాపరిష్కారమునందును రష్యాతో సంపూర్ణసహకారముతో వ్యవహరించుటకు అమెరికా సంయుక్తరాష్ట్రములు గాఢముగా వాంఛించుచున్నదని ఎరిగించిరి.

క్విబెకు సమావేశ ప్రారంభమున, యుద్ధము సాగించవలసిన విధమును నిరూపించుచు రష్యా ప్రధాని యగు స్టాలిను లిఖితపత్రము పంపిన మాట నిజమేనా, అని ప్రశ్నించగా స్టాలిను దగ్గరనుండి అట్టి పత్రమేదియు రాలేదని అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వాధికారులు స్పష్టముగా ప్రత్యుత్తరమొసగిరి. రెండవ రంగపు కోరికను రష్యా చాలాసార్లు చర్చలు రూజ్వెల్టుగార్లకు ఎరుకపరచెనని కనుక మరల అట్లు చేయవలసిన అవసరము కలుగలేదనిరి. రెండవ రంగపు కోరికను సఫలపరచుటను గూర్చి చర్చలు రూజ్వెల్టుగార్లు ఇప్పుడు తీవ్రముగా ఆలోచించుచున్నారని ఆ అధికారులు చెల్లడించిరి.

రష్యా వైఖరి

బ్రిటిషు అమెరికనుసేనలు యూరోపుపై దండెత్తి రష్యానుండి 60 జర్మను డివిజనులను ఆకర్షించి రష్యాపై వత్తిడి తగ్గించుట అత్యవసరమను భావము సోవియటు ప్రజలలో ఇదివరకుకన్న గూడ చాలావ్యాప్తముగానున్నది. బ్రిటను అమెరికాలు అంత పనిచేయగలిగినచో, జర్మనీకి రెండవరంగ మేర్పడినట్లు రష్యా తృప్తిపడును.

వార్ అండు ది వర్కింగు క్లాసు అను సోవియటుపత్రిక యిట్లు వ్రాసినది.

"ఇంతవరకు జరిగిన చర్చలు-రూజ్వెల్టు సమావేశము ఫలితంగా రెండవ రంగము ఏర్పడలేదు. రెండవ రంగం వల్లనే జర్మనీని శీఘ్రముగా ఓడించవచ్చును. అంతశ్రమ తీసికొనుట యెందుకు, మెల్లగా యుద్ధము సాగించవచ్చునని బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రముల అభిప్రాయము. ఎక్కువకాలము జర్మనీని బ్రతుకనిచ్చిన తన కష్టనష్టము లెక్కువగునని రష్యాభయము. ఈ రెండు దృష్టిపథములను సమన్వయపరచి అంగీకారయోగ్యమగు సమష్టిచర్యా విధానమును కుదుర్చుకొనుటకుగాను బ్రిటను, రష్యా, అమెరికా సంయుక్త రాష్ట్రముల ప్రతినిధులు వెంటనే సమావేశము కావలసియుండును. హిట్లరుతో సాగించుచున్న యుద్ధములో ఇట్టిసమావేశము అతిముఖ్యఘట్టమై విరాజిల్లగలదు. ఇట్టి సమావేశం మూలంగా రష్యాకును బ్రిటను అమెరికాలకును మైత్రీ సద్భావములు పెంపొందును. అట్టి మైత్రీ సద్భావములే. యుద్ధానంతరం ప్రపంచంలో శాంతి శాశ్వతముగా నెలకొనుటకు తోడ్పడును."

సయాం జపాను ఒడంబడిక

టోకియో, ఆగస్టు 20:—

కెలంటాను, ట్రెంగ్గను, ఖెడ్డా, పెర్లిస్ అనే మలయా సంస్థానాలు, కెంటంగ్ నూంగ్టాన్ అనే షాన్ సంస్థానాలను సయాములో చేర్చుటకు జపాను అంగీకరిస్తున్నట్లు సయాము జపానుల మధ్య ఒడంబడిక సంతకమైనదని జపాను వార్తాసంఘం ప్రకటిస్తున్నది. ఒడంబడిక సంతకమైన తేదీకి 60 రోజులలోగా ఆ ప్రాంతాలలో జపాను పరిపాలన రద్దుచేయుటకు జపాను ఒప్పుకొన్నది.

స్థానిక వార్తలు

శ్రీ కొంతి రామమూర్తిగారు

మద్రాసు, ఆగస్టు 21:—

శ్రీ కొంతి రామమూర్తి ఐ. సి. ఎస్. గారు యీనెల 23 తేదీనుండి అడ్వైజరుగ హుదుగారి స్థానే పనిచేయుదురు.

డెవలపుమెంటు, పబ్లికువర్క్సు, లేబరు, ఫాక్టరీలు, కార్మికసంఘాలు (ఆహారశాఖ) ప్రస్తుతం హుదుగారు నిర్వహిస్తున్న శాఖలన్నీ వీరు నిర్వహింతురు.

కృష్ణజయంతి నెలవు

ఈ నెల 24 వ తేది కృష్ణజయంతి యగుటచే మద్రాసు కలెక్టరు ఆఫీసులో పెక్కుమంది నెలవుపై నుండెదరనియు కావున ఆనాడు బియ్యమునకు పర్మిటులు ఇవ్వబడవనియు మరుసటి దినం పొందవచ్చునని మద్రాసు కలెక్టరుగారు తెలుపుచున్నారు.

"ఆంధ్ర విజ్ఞాన సమితి"

పై సమితి యాజమాన్యమున 22 వ తేదీ ఆదివారం సాయంకాలం 7 గంటలకు సమితి భవనమున ఆంధ్ర చిత్రకళావార ప్రారంభోత్సవము జరుగును. శ్రీయుత ఓ. పుల్లారెడ్డి ఐ. సి. యస్. గారు ప్రారంభింపదయతో అంగీకరించిరి.

ప్రతిదినము ప్రదర్శింపబడిన చిత్రములను సాయంకాలం 4 మొదలు 8 వరకు ఎల్లరు ఉచితముగా చూడవచ్చును.

ఇండియన్ ఫైన్ ఆర్టు సంఘము

పై సంఘమువారి యాజమాన్యమున రేపు ఆదివారము (22-8-43) సాయంత్రము 5½ ఘంటలకు గోఖిల్ హాలులో సంగీత రత్నాకర అరియకుడి రామానుజ అయ్యంగారు, మైసూర్ టి. చౌడయ్య ఫిడేయిల్, పాలఘాటు మణిఅయ్యరు మృదంగవాయిద్యములతో పాటకచ్చేరి గావించెదరు.

సర్ రామస్వామిగారు మైసూరువెళతారు

గౌ॥ సర్ ఏ. రామస్వామి మొదల్యారుగారు ఢిల్లీనుంచి నిన్నసాయంకాలం మదరాసువచ్చారు. కార్పొరేషనుమేయరు, కౌన్సిలరులు మొదలైనవారు మిక్కిలి హెచ్చునుంది నిన్నసాయంకాలం సెంట్రలుస్టేషనులో వీరికి స్వాగతమిచ్చారు. వీరు యీవాళరాత్రి మైసూరువెళతారు. 25 వ తేదీని మళ్ళీ మదరాసువస్తారు. అప్పుడు వారంరోజులు మదరాసులో వుంటారు. ఈ నెలాఖరున ఢిల్లీ వెళతారు.

రాజప్రతినిధి దంపతులు

బెంగుళూరు, ఆగస్టు 20:—

రాజప్రతినిధి లినలిత్గో ప్రభువున్ను తినలిత్గో ప్రభ్వియున్ను విమానంమీద యీవాళ బెంగుళూరు వచ్చారు. విమానశాలవద్ద మైసూరులో వున్న బ్రిటిషు రెసిడెంటు దివాను మొదలైనవారు వీరికి స్వాగతమిచ్చారు.

హిందూస్తాను విమాననిర్మాణశాల, ఇంపీరియలుపాడ్కెట్ సంస్థడయరీ వీరు చూశారు. తరువాత వీరిని మోటారుకారులో రెసిడెన్సీకి వెళ్లారు. అక్కడ ఉపాహారాలను భుజించారు.

రాయలసీమ డ్రామనిధి

కాశీ, ఆగస్టు 20:—

ఆంధ్రమహాసభాధ్యక్షులైన సర్ విజయగారు యీనెల 30 వ తేదీని లక్నోనుంచి మదరాసుకు బయలుదేరుతారు. వీరు సెప్టెంబరునెల మొదటితేదీని గ్రాండుట్రంకు ఎక్స్ప్రెసులో మదరాసు చేరుతారు. రాయలసీమ డ్రామనిధికి వీరుమళ్ళీ ధనమును సమకూరుస్తారు.

వి. ఆర్ కాలప్పగారి విడుదల

నాగపూరు, ఆగస్టు 20:—

బి. ఎస్. ఆర్. కార్మికసంఘం అధ్యక్షుడున్ను మధ్యరాష్ట్రాల కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యదర్శియున్ను అయిన వి. ఆర్. కాలప్పగారిని 15 రోజుల క్రితం అరెస్టుచేసి డి. ర. చట్టంకింద చెరసాలలో వుంచారు. 15 రోజులున్ను పూర్తి అయినందున యీవాళ మధ్యాహ్నం వీరిని వదిలేశారు.

బర్మీస్ నిఘంటువు కావలెను

జన్నన్న బర్మీస్ - ఇంగ్లీషు నిఘంటువు ఒకటి, టన్నైన్సు ఇంగ్లీషు-బర్మీస్ నిఘంటువు ఒకటి వెంటనే కావలెను. మంచిస్థితిలో వున్నచో ఒక్కొక ప్రతికి రూ 50/-లు గూడ యివ్వబడును. వివరములకు బాక్సు నెం. 957, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

ఉచితము

మా రేడియం న్యూగోల్డు, ఆభరణాలను అమ్మి నెలకు రు 800/-లు గణించుకొనండి. ఇది గీటురాతిపై అసలుబంగారంవలె నుండి, తీగగాను, రేకుగాను చేయనగును. 6 తులల రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు క్రొత్త ఉంగరాలు శాంపిలుగా పంపబడును. క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితము. 2(2-111)

NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore.

తుమించండి—

అంతశ్శుచికి

ఆండ్రూస్

మీ శరీరాన్ని ఆరోగ్యంగా నుంచును.



ANDREWS
LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్టు
ఆరోగ్యకర పానీయం-బలవర్ధక విరేచనకారి

యుద్ధపరిస్థితులవలన ఆండ్రూస్ లివర్ సాల్టు ప్రస్తుతం దొరక్కపోవడం శోచనీయమైన విషయం. అంతర్జాతీయ పరిస్థితులు చక్కబడ్డ వెంటనే అది దొరుకుతుంది.

టి. సి. యస్. గోల్డ్ మెటల్ సినిలోలకులు



జత 1కి రు. 3/-, 12 జతలవరకు వి. పి. ఛార్జి 10 అ.

టి. సి. నాగలింగప్ప అండ్ కంపెని,
280, వాల్‌టాక్సురోడ్డు, పార్కుటౌన్, మదరాసు.

ఏజంట్లు:— శ్రీ కె. యస్. తిమ్మప్పశెట్టిగారు, గోపూజారి బిల్డింగ్సు, బెజవాడ

ఫ్యాన్సీ లివర్ రిస్టు వాచి

రూ. 13/15/-

సరియైన టైముయిచ్చును, 5 సంవత్సరాలు గ్యారంటీ క్రోమియంతోను రూ 13/15/- శ్రేష్టమైనది రూ. 14/8/- 10 సంవత్సరాలు గ్యారంటీతో రోల్డుగోల్డు ప్లేటెడ్ 6 జాయల్సు గలది రూ. 16-8-0 స్త్రీల మెడల్ రు 18-14-0 పోస్టేజి 0-12-0 రెండు గడియారాలు ఒకేసారి కొనువారికి పోస్టేజి ఉచితం ఒక ఫొటోగ్రాఫరు చెయిన్ పిన్నుతో, ఒక ఫౌంటెన్‌పెన్, ప్రతి ఆర్డరుతో ఉచితం. ఇంగ్లీషులో వ్రాయుడు.

CALCUTTA CLOCK CO. (Sec 396)
Post Box No. 12203. Calcutta

సర్వజనాదరణీయ

రెండూ త్రేష్ఠము

కారణం:
రకానికి, రుచికి, మవానసకు, అధిక ద్రవానికి, యివి అసమానములు.

మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దినువ అడ్రసుకు వ్రాయుడు.

వరమ్సూన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
హెడ్డాఫీస్. సేలం.
MNK 14 TG

బహిష్టు—కారణంబల్లనై సా, నెలలుతరబడి గానిలుచిపోయినచో 'కుమారి' (రిజిస్టర్డు) గ్యారంటీగా, హానిలేకుండా, యథాప్రకారంగా ఋతుస్రావమును చేకూర్చును. సంతానవిరోధానికికూడా పనిచేస్తుంది. మూ. 3/-, పోస్టేజి 12 అ చేరు. మొండి వ్యాధులకు ప్రత్యేకమందు రు 5/- వి పి అ 12. చేరు
Mrs. P. DEVEE, F D S, (M.A.)
Tollygunge, Calcutta.
ప్రాప్తి:—హ్యూరీ & సన్, 93 చైనాబజార్ రోడ్, మద్రాసు.

ఆతంకనిగ్రహ మాత్రలు

సేవించి మీ యౌవనమును, సత్తువను, జీవశక్తిని కాపాడుకొనుడు. అర్ధశతాబ్దముకు మించి ప్రఖ్యాతిబడసిన ప్రశస్తమైన బలవర్ధకౌషధము.
32 మాత్రల డబ్బీ రూ. 1-0-0.

ఆతంకనిగ్రహ ఫార్మసీ
26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజెంట్లు:-శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బెజవాడ. రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు. ఆనందఫార్మసీ, మచిలీపట్టణము. ఆర్. వి. ఎస్. శర్మ, బుక్ సెల్లరు, రాజమండ్రి.

స్పష్టంగా కనపడుతున్నదాన్ని యెవరు కాదనలేరు.

రేడియో సిరాలను గురించి గొప్పగా చెప్పకుంటున్నాను. అది ఫౌంటెన్, మరియు మామూలు కలములకు నిర్దుష్టమైన సిరా. వ్రాత శాశ్వతంగా వుంటుంది. కాగితాన్ని చెరుపదు. మీరు నమ్మడానికి సంశయింపవచ్చును. ఒకసారి వాడి చూడండి. మాతో యేకీభవిస్తారు.

రేడియో యింక్సు డిస్ట్రిబ్యూటింగు కంపెనీ, మద్రాసు.

రోజంతా హాయిగా వుండటానికి

మేల్కొనండి.. ...తొట్టిలో కూర్చుని ఆ పంపు నీటి తుంపరలలో స్నానంచేస్తూ కూని రాగాలు తీయండి. ప్రొద్దున్నే లేచి చేయాలసింది ఇదేగా?

అపుడు

బోస్ఫా టీ - రోజ్ సబ్బు వాడండి

చల్లనిదాని నురుగు శరీరానికి ఉత్సాహము కలుగజేయును. మనోహరమైనదాని సువాసన హాయిదనము కలిగించును.

బొంబాయి సోప్ ఫ్యాక్టరీ
స్థాపితం 1904
ఏజంటు: దారా పి. మోస్,
43 గుండరు వీధి, సి. టి మద్రాసు.

బొంబాయి ఆంధ్రవిద్యా సంఘము

బొంబాయి ఆంధ్రబాలురకు విద్యాలయం స్థాపించనిర్ణయం

బొంబాయి, ఆగస్టు 17.—

ఈనెల 15 వ తేదీనాడు బొంబాయిలోని తెలుగుపిల్లల విద్యా సౌకర్యముల యిబ్బందులగురించి ఆలోచించుటకు బొంబాయి నగరం ఆంధ్రులు బొంబాయి ప్రభుత్వం ఆర్థిక శాఖాసహాయ-కార్యదర్శి గారగు శ్రీ యర్రా వెంకటప్పయ్యగారి అధ్యక్షత క్రింద సమావేశమైరి.

శ్రీ వెణుకురు పల్లి రామలింగస్వామి గారు, యీ విద్యాసంఘోద్యమం ఆశయములకు వెల్లడించిరి. ఆంధ్ర బాలబాలికలకు పాఠశాల అవసరమని, యిదివరకే ఆంధ్రులు గుర్తించిరి. కాని, కొన్ని యిబ్బందులవల్ల యిది స్థిరపడలేదు అనిరి. సుప్రసిద్ధ వాణిజ్యశిఖామణులు, శ్రీ పాత్రుని వెంకట నారాయణగారు, ప్రథమ విరాళముగ 5000-0-0 ఇచ్చిరి.

"ఏడాట్స్ లిమిటెడ్" డైరక్టరు శ్రీ శిష్టా వెంకట్రావుగారు, యీ ఉద్యమముకు వారు సర్వవిధములా సహాయపడుదు రనీ అందరూ తల్పుకుంటే, యీ ఆశయాన్ని నెరవేర్పడం కష్టంకాదన్నారు.

శ్రీ చావలి నాగేశ్వరరావుగారు, ఉత్సాహంతోనూ, పట్టుదలతోనూ పడుమంటే పని చేస్తే తప్పక నెరవేరగలదన్నారు.

రావు బహాదూర్ శ్రీ ముట్నూరి సుబ్బరాయుడుగారు, డిప్యూటీ ఎక్కౌంటెంటు జనరల్, శ్రీ కే. భీమసేనరావుగారు, ఆచార్య శ్రీ ప్రతాపగిరి రామమూర్తిగారు తెలుగు పాఠశాల లేకపోవడం కొప్పలోటనీ, బొంబాయి విశ్వవిద్యాలయంవారిచ్చిన సౌకర్యాలనుకూడా, మనం నిజంగా ఉపయోగించుకోక పోవడం లోపమనదే అన్నారు. ఎక్కువగా తెలుగు పిల్లలు చదువుతున్న పాఠశాలలో తెలుగుగురువు నెరిగిన మంచి పండితులనైనా ఏర్పాటు చేయించి, వెంటనే విద్యాసంఘం కార్యక్రమంలోకి దిగాలన్నారు.

బొంబాయి ఆంధ్రమహా సభాధ్యక్షులు శ్రీ భైరవరపు హనుమంతరావుగారు, శ్రీ టంగిరాజు ప్రసాదరావుగారు శ్రీ నవుమారి వెంకట్రావుగారు, శ్రీ శర్మనందాగారు శ్రీ ఎం. వి. నరసింహాంగారు పాఠశాల అవశ్యకత గురించీ, అది లేకపోటంవల్ల తలిదండ్రులు పడే ఇబ్బందులగురించి ఉపన్యసించారు.

తీర్మానాలు

అల్పాహారవిందయిన తరువాత యీ క్రింది నాల్గు తీర్మానములను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

1. బొంబాయినగరమున ఆంధ్రబాలికలకు, బాలురకు వారి సంప్రదాయమునకు, విజ్ఞానమునకూ అనుసరించిన విద్యాలయమును నొకదానినీ, ప్రస్తుతం లేనందుచేత, అట్టి విద్యాలయము నొకదానిని స్థాపింపవలెను.

2. ఈ విద్యాలయమును స్థాపించుటకును నిర్వహించుటకు ఉన్నత స్థితికి తెచ్చుటకును ఆంధ్రసాంప్రదాయమును, విజ్ఞానమును పెంపొందించుటకునూ, 'ఆంధ్ర విద్యాసంఘము' (The Andhra Education Society) స్థాపింపవలెను.

3 ఈ ఆంధ్రవిద్యాసంఘమునకు మొదటి, నాలుగు కనీసము 12 రూ లీయదలచిన నవారల సభ్యులుగానుండ నర్హులు.

4. (అ) సభ్యులకు చేర్చుకొనుటకును, నిబంధనలను తయారుచేయుటకును, యీ క్రింద పేర్కొన్న 12 గురితో ఒక కార్యనిర్వాహకవర్గము నియమింపబడినది

శ్రీ పాత్రుని వెంకనారాయణగారు, శిషా వెంకట్రావుగారు, దారిరాజు వంకటలక్ష్మీనరసింహారావుగారు భైరవరపు హనుమంతరావుగారు, చావలి నాగేశ్వరరావుగారు, వెణుకురుపల్లి రామలింగస్వామిగారు శిష్టాగోపాలరావుగారు, శొంఠిసోమనాథశర్మగారు, వి. భీమసేనరావుగారు. ఈయణ్ణి సుందరదేశికాచారిగారు, ఎం. సి. ఎస్. ఆచార్యుగారు పొన్నూరి తిరుమలరావుగార్లు.

అగ్రాసనాధిపతులు శ్రీ బుర్రా వెంకటప్పయ్యగారు, శ్రీ పొత్తని వెంకటనారాయణగారు ప్రప్రథమమున 5000 రూ విరాళ మొసగినవారి సౌదార్యమును, ఆంధ్రాభిమానమును కొనియాడిరి.

శ్రీ చావలి నాగేశ్వరరావుగారు అగ్రాసనాధిపతులకు ధన్యవాదాలిచ్చిరి.

ఏలూరు పురపాలక సంఘము

ఏలూరు, ఆగస్టు 16.—

నేటిసాయంకాలము ఏలూరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ రా. సా. దామరాజు వెంకట్రావు పంతులుగారి అధ్యక్షతను జరిగిన సంఘసమావేశమందు ఏలూరు మునిసిపల్ సరిహద్దులలోనున్న గ్రాండుట్రంకు రోడ్డు భాగమును 3 అంగుళముల సిమెంటు కాంక్రీటురోడ్డు వేయవలెనని తీర్మానించిరి.

వ్యభిచార నిరోధచట్టముక్రింద ఒక రక్షణగృహము నిర్మించుటకు కూడా సంఘము వారు తీర్మానించిరి. (స్వ. వి.)

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

విద్యార్థివై కేసు— అప్పీలులో శిక్ష తగ్గింపు

రాజమహేంద్రవరము, ఆగస్టు 18:—

కాకినాడ సబుడివిజనలు మేజస్ట్రేటుగారు, శ్రీ పారుపూడి లక్ష్మణ సోమయాజులు అను విద్యార్థిని 8-5-43 తేదిని పోలీసు కనిస్టేబులును పాడిచెనని నేరారోపణచేసి, మే 17 తేదిని, 324 ఐ. పి. సి క్రింద, ఇండియారక్షణ రూల్సు క్రింద 3 సంవత్సరములు కఠినశిక్షను విధించిరి.

ముద్దాయి రాజమండ్రి సెషన్సుకోర్టులో అప్పీలుచేసెను. అప్పీలును త్రోసివేయుచు సెషన్సుజడ్జిగారు, యీ నెల 16 వ తేదిని, మూడుసంవత్సరముల నుండి 18 మాసములకు శిక్షను తగ్గించిరి. ప్రాసిక్యూషను పక్షమున శ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారును, ముద్దాయి పక్షమున శ్రీ ముక్కవిల్లి సూర్యనారాయణగారును పనిచేసిరి.

రాజమహేంద్రవరము వైద్యశాలలో క్రొత్తవార్డు

రాజమహేంద్రవరము, ఆగస్టు 19 —

తమ పెద్దకుమార్తె శ్రీమతి గుళ్లపల్లి వెంకటరమణమ్మగారి స్మారకచిహ్నముగా స్థానిక గవర్నమెంటు ఆసుపత్రిలో, అయిదు వేల రూపాయలకు పైగా ఖర్చు పెట్టి, వక లేబరువార్డును శ్రీ బులుసు పాపయ్యశాస్త్రిగారు కట్టించిరి. శ్రీమతి వెంకటరమణమ్మగారు 1940 మే నెలలో చనిపోయెను. అప్పటికి ఆమెకు 16 సంవత్సరములు. ఈ వార్డును యీ నెల 15 వ తేదీన శ్రీ ఇనటూరి నాగభూషణరావుగారు తెరచిరి.

డిటెన్యూ విడుదల

పశ్చిమగోదావరి, ఆగస్టు 18:—

దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేయబడి స్థానికసబ్ జైలులోనుండిన 15 దినములవరకు నిర్బంధింపబడియుండిన శ్రీ గుత్తి తోటప్పగారు మొన్నటిదినము విడుదల గావింపబడిరి.

నౌకసవేటలో ధాన్యం ఇబ్బంది తగ్గినది

పశ్చిమగోదావరి, ఆగస్టు 19:—

స్థానికతాలూకా తహశీల్‌దారు గారను, శ్రీ ఆదికేశవులు నాయుడుగారు, మిగుల పట్టుదలతో పల్లెలయందునను ఈ పట్టణమును ధాన్యమును దాచుకొనియుండెడివారి నుండి తీసికొని వానిని బీదసాదల సౌకర్యార్థమై తాలూకా ఆఫీసుయందున విక్రయింపజేయుచున్నారు. రావలసివుండిన కోటా బియ్యము వచ్చుటవలనను తహశీల్‌దార్‌గారి సహాయమువలనను ఈ నగరంలో ధాన్యపు యిబ్బంది కొంతవరకు తగ్గినది.

బళ్ళారి పురపాలక సంఘము

బళ్ళారి, ఆగస్టు 19:—

బళ్ళారి పురపాలక సంఘ సమావేశము నిన్న సాయంత్రము రవూఫ్‌గారి అధ్యక్షతను జరిగెను. పురపాలక సిబ్బందిపై స్థైకిళ్లపైన విధించేపన్నును తొలగించుటకు తీర్మానింపబడెను.

గుడివాడ

ఆగస్టు 18.—గుడివాడ మ్యునిసిపల్ సంఘమునకు నూతనులుగ చైర్మనగ నెన్నుకొనబడిన శ్రీ అడ్డుమల్లి వెంకటసుబ్రహ్మణ్యం చౌదరిగారి గౌరవార్థము శ్రీ కోగంటి రామారావుగారు తమ 'ఆనందమహాలు' భవనమునందు తేనీటి విందొసంగిరి

భీమవరం

ఆగస్టు 18:—

భీమవరం హిందుస్థానీ ప్రేమీమండలి యొక్క తృతీయ వార్షికోత్సవము మొన్న ఆదివారము స్థానిక యు. యల్. సి. యం హైస్కూలు భవనమున, శ్రీ ఉప్పలూరి సత్యనారాయణమూర్తి పంతులు (డిస్ట్రిక్టు మునసబు) గారి అధ్యక్షతను జరిగినది. మండలి సభ్యులు దేవదాసు నాటకమును ప్రదర్శించిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 21:—

(531 పా॥ బా॥ 1-కి ఎక్సు బోస్టాగెడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు		
,, ,, ,,	82-0-0	83-8-0
,, బజారుధర ,,	84-8-0	85-8-0
పేరు పెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం		స్టాపలేదు
ఎక్సుపెల్లర్	159-0-0	162-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		15-14-9
ఆముదము (మిల్ డిలెవరి) ఎక్సుపెల్లరు		
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	185-0-0	190-0-0
చక్కెర		
కాన్పూరు	43-15-8	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 21:— 1-0 గం.

పవరను 1-కి	(బోషు ధర)	52-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	52-4-0
పెట్లా బంగారు	(తులం)	73-4 0
గోల్డు మూసా తులము 1-కి		72-8 0
సీమవెండి తులము 100-కి	(రెడి)	110-0-0
వెండి తులం	1-కి	1-2 0

రూపాయికి ఆరున్నర అణాలు లాభం

చౌకబట్టలవై తీయు రాష్ట్ర సహకారసంఘం ప్రయత్నం

దీనివల్లనే బట్టలసరకు విడుదల కావడంలేదు

నిడుబ్రోలు, ఆగస్టు 19:—

చెన్నరాష్ట్రంచేనేత పారిశ్రామికుల సంఘ సాధారణ కార్యదర్శిగారైన శ్రీ ప్రగడకోటయ్యగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

బట్టల ధర లధికముగా పెరిగి ప్రజా సామాన్యమునకు అందుబాటులో లేకుండా వున్న సమయములో ప్రజలకు చౌక బట్టను అందుబాటు చేసే వుద్దేశముతో మద్రాసు ప్రభుత్వంవారు చేతిమగ్గముల చౌకబట్ట ప్రణాళికను ప్రవేశపెట్టిరి. ఇందుకొరకు దక్షిణ దేశ మిల్లులనుండి నెలకు 2 వేల బేళ్ల నూలును ప్యాసల్ రేట్లకు కొనుచుండిరి.

చౌకబట్టను తయారుచేయించే బాధ్యత రాష్ట్ర సహకారసంఘాని కివ్వబడింది చౌకబట్టలనే పేరుతో కొన్నిరకాలు ప్రత్యేకింపబడినవి. వాటినేతకు నిర్ణయింపబడిన మజూరీలు అతిస్వల్పమైనా, తమతోటి పాటు పేదప్రజలకు అందుబాటు చేయడాని కేర్పడిన యీ చౌకబట్టలను నేసే దానికి చేనేత పారిశ్రామికుల సహకార సంఘాల సభ్యులు పూనుకొన్నారు. యీ నాడు, 20,000 మించిన మగ్గాలవారు యీ చౌక వస్త్రాలను నేస్తున్నారు.

ఈ వస్త్రాల నేతకుపయోగింపబడిన నూలు ప్యానల్ రేట్ల ప్రకారం కొనబడింది. ప్యానల్ రేట్లు మార్కెట్టు రేట్లకంటె చాల తక్కువ.

20 నెం పదిపౌనులవెల్తె ధరలు ఈ క్రింది విధముగ నుండెను

	మార్కెట్టురేటు	పానెలురేటు
మార్చి	రు. 20-0-0	రు. 12-9-6
ఏప్రిల్	,, 25 0-0	,, 12-9-6
మే	,, 30-0-0	,, 16-18-6
జూన్	,, 25-0-0	,, 16-13 0
జూలై	,, 1-9-0	,, 16-13-0

చౌకబట్టల ఉత్పత్తికి చౌకధర నూలు ఉపయోగపడటమే గాక, అందుకివ్వబడిన నేత మజూరీలు అతి స్వల్పము. అయితే, యీవస్త్రాల నిర్మాణములో ఒకలోపముంది నేత నాణ్యం అవసరమైనంతగా లేదు. అందువలన నేతకు నూలుపట్టడం కూడా తరుగే ఈ కారణాలవలన చౌకబట్ట చాలసరసంగానే గిట్టింది.

అధికారుల వైఖరి

పారిశ్రామికులెన్నో అవస్థలుపడి, యీ చౌకబట్ట ఉత్పత్తికి కావలసిన పనిముట్లను, ఒక్కొక్కరు రు 10-0-0 ల వరకు ఖర్చుపడి, తయారుచేసుకొని చౌకబట్ట ఉత్పత్తిని ప్రారంభించి యింకా రెండు నెలలు పూర్తికాలేదు. అప్పుడే, ఈ రకం బట్ట నిలబడిపోయింది. ఆ రకం బట్ట నిలబడిపోయింది, ఉత్పత్తిని నిలుపుదల చేయండనే తాఖీదులు వచ్చినవనును, రాష్ట్రసహకార సంఘమువారు ప్రాథమిక సంఘాలకు పంపుతున్నారు. బట్టలు విడుదల కాని లోపాన్ని గ్రహించక, ఉత్పత్తిని నిలుపుదల చేయమని ఉత్తరువులు చేయడంవలన పారిశ్రామికులకు కలుగుచున్న నష్టకష్టాలను ఆలోచించక పోవడం చాల విచిత్రంగా వుంది.

బట్ట విడుదల కాకుండుటకు కారణాలు

చౌక చేనేతవస్త్రాలు విడుదల కాకపోవడానికి కారణాలు రెండు. (1) సరియైన నాణ్యం లేకపోవుట (2) అమ్మకపు ధర చాలా అధికంగా వుండుట.

చౌక బట్టల నాణ్యమును పెంచండని నేత పారిశ్రామికులిచ్చిన సలహాలను అధికారులు పాటించలేదు.

ఉత్పత్తి ధరకు, అమ్మకం ధరకువున్న తేడా యీక్రిందివరాలనుబట్టి తెలుస్తుంది.

నెం 20 రు 10 పౌనుల కట్ట యొక్క ప్యానల్ రేటు సగటున రు 14-11-3 గిట్టింది. నెం 20 రు 50 × 7 గ చాపునకు వుపయోగించిన నూలు 4 లడ్డీలు. అనగా ఆ నూలు కిమ్మతు రు 2-15-0 దీని నేత మజూరి రు 1-8-3 చాపుయొక్క గిట్టుబాటు రు 4-2-3. ఈ చాపు అమ్మకపు ధర రూ 5-12-9. దీని మీద విధింపబడిన లాభం రూ. 1-10-6 అంటే రూపాయికి 0-6-6 లాభం ఇంత విపరీత లాభాన్ని తీయటానికి నిజంగా వ్యాపారస్థుడుకూడా పెరాస్తాడు. చౌకబట్టప్రణాళికపేరుతో, ప్రజలకు చౌకబట్టలను అందిస్తామని ప్రచారంచేస్తూ, యింత విపరీత లాభాలను తీయడం, రాష్ట్ర సహకార సంఘానికి తగనిపని ఈ ధరలింత అధికంగా వుండటంవలన, బట్టలు విడుదలగక చేనేత పారిశ్రామికులు నిరుద్యోగులవుతారు. కాని రాష్ట్ర సహకారసంఘానికి కలుగబోయే నష్టం యేమీలేదు. ప్రభుత్వంవారు వెంటనే జోక్యంతీసుకొని చౌకబట్టల అమ్మకపుధరలను తగ్గి నిర్ణయించి, త్వరగా విడుదలయ్యేటట్టు చూచి, పారిశ్రామికులకు తీరనిపని కల్పించాలి. ఆలోచనలతో కాలం గడపక ప్రభుత్వంవారు వెంటనే తగినచర్య గైకొనాలి.

★స్టార్‌లో☆ 6-వ వారం

ముంతాజ్ శాంతి పాడిన "ఘుర్ ఘుర్ మె దివాలిహై మేరే ఘర్ మే అంధేరా" పాటను బొంబాయి టాకీస్‌వారి

కిస్మత్

లో వినండి

ప్రతిరోజు సాయంత్రం గం 6-15, 9-30 లకు
శని, ఆదివారాలలో మధ్యాహ్నం గం 3-15 లకు మ్యాటనీ

21-వ వారం -- జమ్రుద్ హైదరాబాదు (డక్కన్)
4-వ వారం -- గైటీ — ట్రిచీ

19—8—43 నుంచి బెంగుళూరు సిటీ ప్రభాత్.

ఫోన్: 86266. న్యూ గ్లోబ్ NEW GLOBE

20-8-43 శుక్రవారంనుంచి ప్రతిరోజు మధ్యాహ్నం గం 3-30, 6-30 లకు, శుక్ర, శని, ఆది, మంగళవారాలలో రాత్రి గం 9-30 లకు
కొలంబియావారి అపూర్వమైన చిత్రము!

PAUL MUNI
నటించిన

"COMMANDO'S STRIKE AT DAWN"

—: సహాయ తారలు :—
ANNA LEE, LILLIAN GISH, SIR CEDRIC HARDWICKE
మరియు తాజా యుద్ధవార్తలుగూడ చూపబడును.

న్యూ గ్లోబ్ సోడా ఫౌంటెన్
యందు మధురపానీయాలు, ఐస్, మిల్కు-షేక్సువగైరా దొరకును.

ROXY రాక్సీ

20-8-43 శుక్రవారంనుంచి 23-8-43 సోమవారంవరకు సా॥ గం 6-30, 9-30 లకు శుక్ర, శని, ఆదివారాలలో మధ్యాహ్నం గం 3-30 లకు యస్ట్రా మ్యాటనీలు
"The Count of Monte Cristo" యందు నటించి పేరొందిన
"ROBERT DONAT" నటించిన

"THE GHOST GOES WEST"

నవీన తారలు —JEAN PARKER, EUGENE PALLETTE
ఒక భయంకర పిశాచం కనిపించిన బాలికనల్లా ప్రేమిస్తాడు.

బోదజ్వరనివారిణి (రిజిస్టర్డు)

"మాతాలి గారా, చెల్లెలు బోదజ్వరనివారిణి రెండేసిసీసాలు నల్లభేధోజులచొప్పున వాడవలసివున్నప్పటికి 1½ సీసాచొప్పున వాడుక చేసేటప్పటికి బోదసంబంధమైన ఉష్ణంగాని, నొప్పిగాని రావడం జరగలేదు. ఈనందు వాడినవారు బోదవ్యాధినుండి విముక్తి కాగలరని నేను గట్టిగా చెప్పగలను"
(సం.) నాదాయుణం వేంకటబలమోజీ, M L C.
విజయనగరం, 19-1-1941.

ధన్వంతరి ఔషధాలయం,
కాకినాడ, తూ॥ గో॥ జిల్లా.



అందమైన దంతాలకు గుర్తు

పండ్లయొక్క కోల్పోయిన కళకాంతులను తిరిగి చేకూర్చుకొని కాపాడుకోటానికి, కొలినాస్ డెంటల్ క్రీంను ప్రపంచమంతటా వేలకొలది ప్రజలు వాడుచున్నారు. వారికి కొలినాస్ అందమైన దంతాల గుర్తు. కాని కొలినాస్ యొక్క యీ ఎడతెగని సేవకు, ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు, ఓడల సమస్యలు అంతరాయం కలిగించినవి.

అమెరికాలో కొలినాస్ కంపెనీవారు కొలినాస్‌ను యింకా తయారుచేయుచు, రవాణాకు వీలుగల సంయుక్త రాజ్యాలకు సరఫరాచేయుచున్నారు. దంతాలను శుభ్రంగాను, అందంగాను వుంచటానికి, శాంతిస్థాపన తర్వాత, కొలినాస్ తిరిగి తన మిత్రులందరికి లభ్యమౌతుంది.

KOLYNOS
The World's Favorite
DENTAL CREAM

THE KOLYNOS COMPANY, 22 East 40th Street, New York, N. Y, U S A

No KIA 2

ఆ విందు భోజనం

మీ కడుపులో బాధవల్ల మానుకోవలసిన అవసరంలేదు.

పండుగలలోను, శుభకార్యాలలోను, మధురమైన పదార్థాలను తిని, కడుపులో నొప్పివల్ల ఫలం దక్కకుండా పోకుండా పుంజేలందుకు శ్రద్ధతీసుకోవాలి. భోజనానంతరం కడుపులో మంట, ఉబ్బరము, విసట్టవట్లుండుట, యిత్యాదులు, కడుపులో చేరిన ఆమ్లంవల్లనే కలుగుతవి. అది అవారాన్ని పుల్లపరుస్తుంది. బైసురేటెడ్ మగ్నీషియా, 'Bisurated' Magnesia ఆ ఆమ్లాన్ని పోగొట్టి బాధను అపివేస్తుంది.

యిప్పుడు ఒక బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia దూర్గం లేక బిళ్లలకిసా నొకదానిని యింట్లో వుంచుకొనడం మంచిది. కిమిస్టులందరివద్దను, దొరుకు

బైసురేటెడ్ మెగ్నీషియా

నెం. 816. V.

గొప్ప తరగతి గడియారాలు

తక్కువ ధరలకు

గడియారాల దిగుమతి పూర్తిగా నిలచిపోయినా—నేను చవకధరలకే అమ్ముచున్నాను. శుభ్రతైన కాలం చూపును. 5 సం॥ లు గ్యారంటీ క్రోమియం కేసు రిస్టువాచి రూ. 16-8-0 గోల్డ్ రూ. 18-8-0, లేడీసైజు రూ. 20/- రోల్డు గోల్డు రూ. 25/- క్రొనాంగ్యులర్ రూ. 30/- శ్రేష్టమైనది. 4 అలాయ్లు గలది రూ. 35/- రోల్డు గోల్డు. 10 సం॥ గ్యారంటీ రూ. 38/- పోస్టేజీ అ. 10/- పరంటికి అర్డరుయిచ్చినా పోస్టేజీ ఉచితము.

H. DAVID & Co., (A. P.)
Post Box No. 11424, Calcutta.

త్వరగా, కాటన్ పూలుతే!

ఈ క్రింద వాటికి

- గాయాలకూ, పుళ్లకూ
- వాపులకూ
- స్త్రీలుముస్తాబుకూ, వారి ఇతర అవసరాలకూ
- రకరకాలపట్టులకూ
- లోహము, గాజు, కొయ్యతో చేసిన వస్తువులు శుభ్రపరుచుటకు

ఇంకా ఇతర గృహకృత్యాలకు వుపకరించగలదు

నమ్మకమైన.

ఖటావ్

సూరుడు SUN BRAND సంపెంగ మార్కు

ఎబ్బార్డియ కాటన్ వూలు

తయారు చేసినవారు: ఖటావ్ మిల్సు, బొంబాయి 8

CATARACT

కాటరాక్టు

Degon's EYE-CURE (Regd.) యెంతకాలము నుండి యున్న కంటి పొరకును యితర కంటికబ్బులకు గ్యారంటీ అయిన ఔషధం. వేసుకువేలు దీని గుణాన్ని పొందారు. అపాయకరమైన అపరేషను అక్కరలేదు.

బుడ్డి 1-కి రూ. 2/- పోస్టేజీ అణాలు 10/-

KAMALA WORKS,
Panchpota, Bengal.

ప్రాణశక్తి

క్షీణించిన వీర్యశక్తిని పెంపొందించును. నరములకు పటుత్వమును కండపుష్టి నిచ్చును.

మెదడు పనిచేయువారికి ఆత్మమిత్రము.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107 బ్రాడ్వే, మద్రాసు

కాశ్మీర్

దగ్గులమోఘనివారిణి

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో, కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

సెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన, ఔషధం.

బైఫస్, బైఫాయిడ్, ఉష్ణము, స్మారకముతప్పట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

సెల రు. 1-8-0. పోస్టేజి రు 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC, CHEMISTS, DRUGGISTS & PHYSICIANS.
18/1&19, Lower Chitpur Road,
CALCUTTA.

ఈస్ట్ అండ్ వెస్ట్ లో భీమా చెయ్యండి

సంస్థలలోనున్న జీవితభీమా రు. 2 కోట్లు
ఎసెట్లు మొత్తం ,, 43 లక్షలు
గాబడి ,, 10 లక్షలు
జీవిత ఫండు ,, 35 లక్షలు
చెల్లించిన క్లెయిములు ,, 20 లక్షలు

పరిస్థానభవంగల గొప్ప భారతీయభీమాకంపెనీ

ఈస్ట్ అండ్ వెస్ట్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
ఈస్ట్ అండ్ వెస్ట్ బిల్డింగ్ అపోలోస్ట్రీటు, బొంబాయి.

ప్రదేశాలలోనే అగ్ని, విపత్తు, నావికా మొదలైన యితర శాఖలలో పని ప్రారంభించనున్నది.

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు

"విలైన్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు యెంతనెరసినా నరే, అమూలాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సం॥రములకు పైగా ఇక్కడ వాడబడి నిఫార్సుచేయబడినది. రంగుపోయడం మాని వెయ్యండి. నేటినుంచే విలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- కూడుకీసాలు పంపే పోస్టేజీ ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, చైనాబజారురోడ్డు, మద్రాసు

హోల్సేల్ డిస్ట్రిబ్యూటర్లు:—సి. జే. సేత్, 2, బందరవీధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి

క్రొత్త జీవితము

అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీ క్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయాబెటిక్ 20 వత్సరాబ్దపుగొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచేత పరీక్షించబడినది. తారతమ్యగురుత్వమును (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కెరను తగ్గించును

అగ్నిబోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: అప్పా అండ్ కో, యెస్ప్లనేడ్, మద్రాసు.

అనేక విషయములుగల ఉచిత క్యాటలాగునకు డయాబెలినకు, పోస్టుబాక్సు నెం. 55, డిల్లీకి వ్రాసుకొనుడు.



మదరాసు నగరానికి బియ్యం రేషనింగు

ఏర్పాటుల వివరములు

పత్రికా ప్రతినిధులతో సివిలుసప్లైల కమిషనరు సంభాషణ

మదరాసు, ఆగస్టు 21:—

"రేషనింగుయొక్క ఉద్దేశము ప్రజలకు బియ్యంసప్లయి తగ్గించుటకాదు; ఉన్నకొద్దిపాటి సరకు అందరికి సరిసమానముగ పంచుట. యుద్ధసమయంలో వస్తువుల పంపకం అధికారుల కంట్రోలులో నుంచుకొని, అందరికి పంచగ మిగిలేసరకు యుద్ధావసరాలకు వినియోగించవలసియుండును." అని డబ్ల్యు. స్కాట్ బ్రౌను గారు, మదరాసు సివిలు సప్లయిసు కమిషనరు, మదరాసులో బియ్యం రేషనింగు ప్రారంభించుటకు ముందుగ నిన్నను పత్రికా విలేఖరులతో ముచ్చటించుచు తెలిపిరి.

తాము సభ్యులుగనున్న అఖిల భారత ఆహారపదార్థముల నిర్ణయ సంఘమువారు పూర్తిగా ఆహార సమస్యనుగూర్చి విచారించిన పిమ్మట ముందు ముఖ్యనగరాలలోను, తరువాత చిన్నపట్టణాలలోను, అవసరమయితే యింకా చిన్న పురములందు కూడ బియ్యం రేషనింగు ప్రారంభించ నిశ్చయించిరని తెలిపిరి. ఆ నిర్ణయం ప్రకారం యీ రాష్ట్రంలో మందుగా మదరాసులో రేషనింగు ప్రారంభం చేయబడుచున్నది.

అమలునకు వచ్చు తేది

సరిగా ఏ తేదీనుండి రేషనింగు ప్రారంభింపబడునో ప్రభుత్వంవారు ఒకవారంలోగా ప్రకటించెదరు. 22 వ తేదీనుండి గృహస్థులందరికి రేషనింగు కార్డులు పంచిపెట్టుదురు. ఈ పంచుట 24 తేదీలోగా పూర్తికాగలదు. కార్డులు పంచుటకు బొంబాయిలోవలె యీ పూరులో ఒకరోజు కచేరీలకు సెలవుయివ్వ నక్కరలేదు— 22, 24 తేదీలు సెలవు దినములు కనుక.

రేషను కార్డులు

రేషనుకార్డులు రెండువిధములుగా నుండును. వారానికోసారిగాని, రెండుసార్లుగాని సరకు కొనదలచినవారికి పచ్చని కార్డులు యివ్వబడును. ప్రతిదినం కొనదలచినవారికి నీలికార్డులు యివ్వబడును. వాటిలో దినానికొక గడిగీచియుండును. ఏ దినము యిన బియ్యం పుచ్చుకొనుట మానినచో ఆ దినం రంధు గోల్పోవలసిందే కాని మరుసటిదినం యివ్వబడదు. వారం వారం కొనేవారు, ఆదివారంనుండి తిరిగి శనివారంవరకు ఏడు రోజులలో ఏరోజయినా కొనుక్కోవచ్చును.

కోటా

ప్రతియింట నున్నవారికి 12 సం॥లు పైబడియున్నగలవారికి దినానికి $2\frac{1}{2}$ ఆళాకు చొ॥నను, 8-12 సం॥ల వారికి దినానికి $1\frac{1}{4}$ ఆళాకు చొప్పునను లెక్కవేసి యివ్వబడును. రేషను కార్డులు అందిన వారు యీ నెల 29 తేదీలోగా ప్రభుత్వంవారి అనుమతిపొందిన విక్రయదారులవద్దకుపోయి తను కార్డును చూపి, అదుకాణంలో తమ పేరు రిజిష్టరు చేయించుకోవలెను. అట్టిదుకాణములు సుమారు 500 పూరంతటిలో యేర్పాటుచేయబడినవి గృహస్థులు తమ యిచ్ఛవచ్చిన దుకాణంలో తమ పేరు రిజిష్టరు చేయించుకొనవచ్చును దుకాణదారులు ప్రభుత్వంవారికి రూ 250 కనుముకట్టి లైసెన్సు పొందియున్నారు. ఆ దుకాణాల, వాటి అడ్రెసు తెలుపు జాబితా నేడు ప్రకటింపబడును. ఈజాబితా విక్రయింపబడును.

సరకునకు కొరతయుండదు

ప్రతిదుకాణదారుడు 500 కుటుంబాలకు మించి అమ్ముటకు వీలులేదు. ఈ నిర్ణయం దుకాణాలవద్ద దొమ్మి యుండకుండుటకు చేయబడినది. దుకాణదారుడు 15 రోజులకు సరిబడ్డసరకు ముందుగ కొనియుంచును. తరువాతి ఒకవారం సరకు విక్రయించగానే, తిరిగి వారానికి సరిపోవు సరకును ప్రభుత్వ గిడ్డంగులనుండి కొని తెచ్చి యుంచును అతనివద్ద ఎప్పుడును ఒకవారం సరకు తదనంగా నిల్వయుండును. కనుక సరకు లేదని చెప్పి కార్డు తెచ్చినవారిని వూరక పంపివేయుటకు వీలుండదు. అతనిసరకు తరుగుగా ఉద్యోగులు తినికీయుచుందురు.

చెన్నరాష్ట్రమునందు త్వరలో క్రొత్తపంటలు మార్కెటులోనికి రానున్నందునను, రాష్ట్రంలోని రవాణా యేర్పాటులకు యిబ్బంది లేనందునను, రేషనింగు అవలంబించిన బొంబాయి బెంగళూరులలో వలె, కార్డులో పేర్కొనబడిన $2\frac{1}{2}$ ఆళాకు కోటా తగ్గించవలసిన అవసరముండదనియే కమిషనరుగారు తెలిపిరి. ప్రస్తుతము సుమారు 1,88,000 గృహస్థులన్నారనియు, లెక్కతేలెను. వారికి సప్లయిచేయుటకు 500 దుకాణాలు చాలవోవును. ట్రిప్లికేను అర్బను స్టోర్సు శాఖలలో గూడ 500 లకు మించి సభ్యులులేరు. ఈ స్టోర్సు గూడ దుకాణాల జాబితాలో చేర్చబడినవి.

మదరాసు ప్రజలు రెండువిధముగ విభజింపబడిరి. 1 గృహస్థులు, 2 హోటల్సు, హాస్టల్సు, ఆస్పత్రులు మున్నగుసంస్థలలో నున్నవారు. మొదటి తరగతివారికి పైకి తెలిపినట్లు రేషను కార్డులు యివ్వబడును.

రెండవ తరగతికి చేరిన సంస్థలు రెండు విధములుగ విభజింపబడును. వీరికి బియ్యపు బస్తాలు కొనుటకు సర్టిఫికేటులు ఇవ్వబడును. వారానికి ఒకబస్తా లేక అంతకన్న తక్కువ సరకు ఉపయోగించు సంస్థలు ఒక తరగతి. వారానికి ఒకబస్తాకన్నా ఎక్కువబియ్యం ఉపయోగించు సంస్థలు మరొకతరగతి.

వారానికి ఒకబస్తా బియ్యముగాని అంతకు తక్కువగాని వాడుకొను సంస్థలు, దుకాణదారులవద్దనే బియ్యము కొనుక్కోవాలి. అంతకుమించి వాడుకగల పెద్దసంస్థలు ప్రభుత్వంవారి గిడ్డంగులనుండి బియ్యం తెచ్చుకోవాలి

అతిథులకు సౌకర్యంలేదు

గృహస్థులకు యింట్లోవున్న వారికి సరిపోవునట్లే బియ్యం యిత్తురుకదా, చుట్టాలు వస్తే ఎలాగు అని ప్రశ్నింపగ, వారంరోజులకు మించి వుండే అతిథులకొరకు సప్లిమెంటరీ రేషను కార్డులు ఆసిస్టెంటు రేషనింగు ఆఫీసరువద్ద బడయవచ్చునని స్కాట్బ్రౌను గారు బదులు చెప్పిరి. వారంలోపు వుండే అతిథులకు యేర్పాటుచేయలేదనియు, రోజుకి యిచ్చే $2\frac{1}{2}$ ఆళాకులోనే మిగుల్చుకొని వారికి పెట్టాలి, లేదా హోటలుకి పంపించేయాలి అని చెప్పిరి. మతవిధిప్రకారం శ్రాద్ధాలు మున్నగు సందర్భాలలో అతిథులను పిలువవలసియుండును, అపుడు బియ్యంచాలక గృహస్థులు యిబ్బంది పడుదురని సూచింపగా, అతిథులకు విందులేకు, యిది సమయం కాదనియు, బొంబాయి రేషనింగు పద్ధతిలో వాటికి ప్రత్యేకం యేర్పాటులేదు కనుక, యిక్కడకూడ యేర్పాటు చేయలేదనిరి. బొంబాయిలో విందులు నిషేధింపబడినవి. ఇక్కడ నిషేధం లేదనిరి.

నగరపరిసరములందుండువారు

ప్ర:—మదరాసులో ఉద్యోగాలు చేస్తు నగర మునిసిపలు పరిహద్దులకు వెలుపలనున్నవారు యింతకాలం మదరాసునుండే తమ బియ్యం కొంటున్నారు కదా, వారి కిక ముందు ఎలాగు?

జ:—ఇంతవరకు వారికి యెటువంటి యేర్పాటు చేయలేదు. వారు నివాసముండు తావులందే చివుక దుకాణాలు ఆ జిల్లా కలెక్టరులు యేర్పాటుచేయగలరు. అవసరముంటే బొంబాయిలో వలెనే యిక్కడగూడ మదరాసు ననుసరించుకొని యున్న చోటనే ప్రాంతాలకు గూడ రేషనింగు వ్యాపింపజేతుము.

నగరంలోనున్న యిండ్లులేని వారందరిని ఒకరాత్రి లెక్కవేసి, వారికి వెంటనే రేషను కార్డులు యిచ్చే యేర్పాటు చేయబడెనసియు, వారిలో పలువురు యిండ్లులేకున్నా ఆర్జన గలవారే కనుక కార్డుచూపి బియ్యం కొనగల్గుదురనిరి. ఇండ్లులేని వారందరు ముష్టివారుకారనియు బిచ్చగాండ్రకు యింతవరకు యెట్టి ఏర్పాటు చేయలేదనిరి.

బకింగుహాం మిల్సువంటి పెద్ద కంపెనీలు తమ పనివారికి తమ స్వంత డిపోలనుండి బియ్యం సప్లయి చేయదలచినచో వారికి అట్టి సదుపాయము లొసంగబడునని రి. వారి ఉద్యోగులు తమ కార్డులను చూపి తమయజమానులు యేర్పాటుచేసిన దుకాణాలయందే కొనుక్కోవచ్చును. కంపెనీల స్వంతదుకాణాలకు 500 కార్డులకే అమ్మాలను నిర్ణయం లేదు.

ధరనిర్ణయం

బియ్యంధర ప్రభుత్వంవారే నిర్ణయింతురు బహుశః అది యిపుడున్న ధరగానే యుండును. కాని సరకురకం మాత్రం ఎపుడు ఒక్కలాంటిదే సప్లయిచేయగలమనిగారంటీ చేయలేమని కమిషనరు తెలిపెను. పచ్చి బియ్యం, ఉప్పుడుబియ్యం రెండురకాలు అమ్మబడును. ఉప్పుడుబియ్యం లేకుంటే పచ్చిబియ్యమే కొనుక్కోవాలి. అదయినా ఎల్లపుడు నెల్లూరురకమో, బెజవాడ తంజావూరుల రకమో దొరకదు. ఎపుడేదివచ్చిన అది సప్లయిచేయబడును.

స్వంత భూములనుండి బియ్యం

స్వంతభూములనుండి బియ్యం తెప్పించుకుంటున్నవారికి రేషనింగు వచ్చిన పిమ్మట యీ సదుపాయం వుండునాయని ప్రశ్నింప ఆ విషయమున యింకను ప్రభుత్వంవారి ఉత్తరవులు రాలేదనిరి. అట్లా తెప్పించుకొనుట రేషనింగు మూలసూత్రమునకు విరుద్ధమని తమస్వంత అభిప్రాయం ప్రకటించిరి.

ఒక కుటుంబములో యిద్దరేయున్నవారు ఎక్కువ బియ్యం తమ పొలములనుండి తెప్పించుకొని మిగిలిన విరహళ్యంగా విక్రయించుటకు అవకాశముండుననియు చెప్పిరి. అట్టి బ్లాకుమార్కెటు నివారించుటకై ఎనుమతి పెర్మిటులు యిక్కడ ముందు రద్దుచేయదలచితిమనిరి. ప్రస్తుతానికి అట్టివారికి రేషనుకార్డులు యివ్వబడవనియు వారిద్దరు యెంతసరకుందో తమకు దినమతి లెక్కలవలన తెలుసుననియు, ఆ సరకు అయిపోయేలోగా వారికిని రేషనుకార్డులు యివ్వబడునని యు, యితరులవలెవారు బజారులో కొనుక్కోవలసి యుండునని యు చెప్పిరి.

నార్వే దండయాత్ర

(1-వ పేజి తరువాయి)

నార్వేకోస్తాను పట్టుకోవాలి

నార్వేకోస్తాలో జర్మనులు అనేక విమానాశ్రయములను ఏర్పాటుచేసికొని, అచట జర్మనువిమానములను మకాము చేసియుంచినారు. నార్వేకు ఉత్తరంగా ఉన్న సముద్రమీదుగా రష్యాకు ఆయుధసామగ్రులను సప్లయిచేసే నావలు పోవుచుండినయెడలఅట్టి మిత్రనావల ముప్పాటపై యీ జర్మనువిమానాలు బాంబులు వేయుటకై యిచట మకాముగా ఉంచబడినవి. కనుక యీకోస్తా ప్రాంతంలో నివిమానాశ్రయములను మిత్రసేనలు ఆక్రమించాలి. ఈ కోస్తా ప్రాంతంలో జర్మను జలాంతర్గాముల ఆశ్రయస్థానములు లేకుండా చేయవలెను.

జర్మను సప్లయిలు ఉత్తర ప్రాంతములకు పోకుండా నిరోధించు నిమిత్తమై నార్వికుకును ముందుగా మిత్రసేనలు ఆక్రమించాలి.

నార్వేకు ప్రాముఖ్యం

స్వీడెనులోని ఇనుపగనులలోని లోహము నార్వికు ద్వారా వచ్చుచున్నది. కనుక నార్వికును ఆక్రమించాలి. ఇక్కడ నార్వే దేశము చాలా సన్నంగా 20 మైళ్ల వెడల్పు మాత్రమే ఉంటుంది. కనుక, నార్వికును ఆక్రమిస్తే ఉత్తరధృవసముద్రమార్గముమీదకు మిత్రమండలి పోవచ్చును. ట్రాన్సో నేనే రేవుపట్టణం ప్రపంచంలో అత్యంత ఉత్తర ప్రాంతంలోని పట్టణం దానికంటె ఉత్తరగాఉన్న పట్టణం ఇంకొకటి లేదు. కిర్కెనెస్ అనేది పెట్సామోకు ఎదురుగాఉంది: పెట్సామోవద్దనే జర్మనువిమానాలు ఎక్కువగా మకాము చేసియున్నవి. ఈ రేవునుమిత్రసేనలుఆక్రమిస్తే ఉత్తరద్వీప సముద్రంమీదుగా రష్యాకు మూర్మాంస్కు రేవులోనికి ఆయుధసామగ్రులను నిరాఘాటంగా సప్లయిచేయవచ్చును.

కాని, నార్వే దేశపు దక్షిణ కోస్తాను మిత్రసేనలు ఆక్రమించునని జర్మనులు చాలా భయపడ్డారు. ఈ దక్షిణ కోస్తాప్రాంతం స్కాట్లండుకు 300 మైళ్ల దూరంలోనేఉంది. మధ్యఉత్తర సముద్రం ఉంది. అందువల్ల యీ దక్షిణ నార్వే ప్రాంతంలో స్టావెంజరు ప్రాంతంలో జర్మనులు తమసేనను ఎక్కువగావుంచి యున్నారు. అక్కడనే వారు యుద్ధసాధకములు చేస్తున్నారు. అక్కడనే కోస్తాపొడుగునను దీపాలులేకుండాచేస్తున్నారు. ట్రాండీవాంకు దక్షిణభాగమంతా జర్మనులచే చాలా కట్టుదిట్టం చేయబడినది. అచటనే ప్రశస్తమైన విమానాశ్రయములు ఏర్పాటు చేయబడెను. ఆ విమానాశ్రయాలు జర్మనీకి చాలా అందుబాటులో ఉన్నవి.

దక్షిణ నార్వే ఆసాధ్యమైనది

దక్షిణ నార్వే కోస్తాలో మిత్రసేనలు దిగినట్లయితే అచట పెద్ద పర్వత పంక్తులు కలవు. దక్షిణమున బెర్లెనువరకు యీ పర్వతాలు వ్యాపించి యున్నవి. స్టావెంజరుకు దక్షిణంగా జయిరును ప్రాంతంలో పర్వతాలు అంతర్ధానమై అచట చదునైన మైదానాలు ఉన్నాయి. కాని అక్కడ ఆ మైదాన ప్రదేశాలలో జర్మనులు చాలా విమానాశ్రయములను, దుర్గశ్రేణులను నిర్మించియున్నారు. కనుక ఆప్రాంతంలో మిత్రసేనలు మందంజవేయడం కష్టం. చాలా వ్యయప్రయాసలతో కూడినపని. అమెరికను ఆకాశదుర్గ విమానాలు యీ దక్షిణప్రాంతంమీదకు దాడివెడలి మొట్టమొదటిసారిగా నార్వే ముఖ్యపట్టణమైన ఆస్లో నగరంమీదకు పట్టపగలు వెళ్లినప్పుడు దాడివెడలిన 4 విమానాలలో 3 విమానాలు నష్టమైనవి. ఆ ప్రాంతంలో శత్రువులు అంత బందోబస్తుగా ఏర్పాట్లుచేసికొనిమన విమానాలను ఎదిరిస్తున్నాయి.

రాష్ట్రీయ క్షత్రియ మహాసభ

సర్. విజయగారి అధ్యక్షత

కాశీ, ఆగస్టు 20:—

సంయుక్త రాష్ట్రాల క్షత్రియమహాసభకున్న రాష్ట్రీయ క్రికెటి సంఘమునకున్న ఆంధ్ర మహాసభకున్న అధ్యక్షులైన సర్ విజయాగారు యీనెల 24 వ తేదీని కాశీనుంచి లక్నోకు వెళతారు. లక్నోలో క్షత్రియమహాసభ, క్రికెటుసంఘం యీ రెండు సంస్థల కార్యసంఘముల సమావేశాలు సర్ విజయాగారి అధ్యక్షతకింద జరుగుతాయి.

కార్మికుల కోటా

కాయకష్టంతో పనిచేయు కార్మికులకు దినానికి $3\frac{1}{4}$ (అనగా 3 యోనౌనిటులు) బియ్యం యిచ్చుటకు ఏర్పాటు చేయుచున్నారు. ప్రస్తుతం కార్మికులలో ఎందరట్టివారున్నారో నిర్ణయించలేదు. కనుక యితరులతో బాటే వారికిని $2\frac{1}{2}$ ఆళాకుల చొప్పున ఒసంగబడును.

బొంబాయిలో ఒసంగబడిన రేషను కార్డులలో నూటికి 85% కంటే ఉపయోగింపబడినవనియు, మదరాసులో సామాన్యంగా నెలకి 10,000 టన్నుల బియ్యం ఖర్చగునని అంచనా వేయబడినదనియు, రేషనింగు అమలుజరిగినాక సప్లయిలో మిగిలినచో, చేరువసంస్థానములకు కొంచెము తిరువాంకూరులకు పంపబడుననియు స్కాట్బ్రౌను గారు తెలిపిరి.

పైరాష్ట్రాలనుండి 5000 టన్నులు

చెన్నరాష్ట్రానికి బియ్యము

సర్ హుడుగారు బియ్యంరేషనింగ్ పద్ధతి చర్చించుట

మదరాసు, ఆగస్టు 20:—

అడ్వయిజరు సర్ హ్యూ హుడుగారు ఈ నెల 23 వ తేదీనుండి సెలవుపై పోవుచున్నారు. వారిస్థానే శ్రీ కొంతి రామమూర్తిగారు అడ్వయిజరుగ నుందురు.

హుడుగారు వెడలిపోవుటకు ముందు నేడు దయము పత్రికా ప్రతినిధులతో ముచ్చటించుచు, మదరాసులోని బియ్యం సప్లయి గూర్చి వివరములు తెలిపిరి. ఇండియాప్రభుత్వంవారి బేసికు ప్లాను ప్రకారం వచ్చే 4 నెలలవరకు, చెన్నరాష్ట్రమునకు మధ్యరాష్ట్రములనుండి 2000 టన్నులు, తూర్పు సంస్థానములనుండి 8000 టన్నులు బియ్యం రావలసియున్నది. ఒరిస్సానుండి ఒకేదఫా 2000 టన్నులు పంజాబునుండి 1250 టన్నులు వాగ్దానం చేయబడినవి.

ఇట్లు దిగుమతియగుసరకు రాష్ట్రంలో పండినపంటయు కలిసినచో రాష్ట్రవాసులందరికి సరిపోవుటయేగాక, బేసికుప్లాను ప్రకారం యీ రాష్ట్రంనుండి సైన్యానికి నెలకు 3500 టన్నులు యిచ్చుటకును, తిరువాంకూరు కొచినులకుకలిసి 1000 టన్నులు నెలకు ఎగుమతి చేయగలమని హుడుగారు తెలిపిరి. మదరాసు నగరంలో రేషనింగు ప్రారంభించినానక సరకుచాలక కొలత తగ్గించవలసిన అవసరముండదనియే వారు అభిప్రాయపడిరి.

రేషనింగు ఆదివారం ప్రారంభింపబడును. సరిగా యే నాడు ప్రారంభింపబడునో మూడునాలుగురోజులలో ప్రభుత్వంవారు ప్రకటింపగలరు. పదిమణుగులు లేక సుమారు 5 బస్తాలలోపు సరకున్న యిండ్లవారికి రేషనుకార్డులు వెంటనే ఒసంగబడును. అట్టివారిండ్లు పరిశోధించిచూడ వీలుకాదని అడ్వైజరు తెలిపెను.

స్వంతభూములనుండి బియ్యం తెప్పించుకొనే పెర్మిటులు రద్దుచేయుటగూర్చి యింకను నిశ్చయించలేదనిరి.

మూడునెలలకోసారి తెప్పించుకోవచ్చునని యిటీవలనే ప్రకటించిరికదా యీ మూడునెలలోగా వాటిని రద్దుచేయరని ఎంచవచ్చునాయని మావిలేఖరిప్రశ్నింపరద్దుచేసిన చేయవచ్చునని హుడుగారనిరి. రేషనింగు అమలుజరిగినపుడు కొందరు ఎక్కువసరకు, స్వంతపంట అయినను నిలవ చేసికొనుట భావ్యంకాదనిరి.

ప్రతియింటికి కొలతప్రకారం బియ్యం యిత్తురు కనుక, చుట్టాలు అతిథులు యిక మందు హోటల్సుపై నాధారపడియుందురు. హోటలు యజమానులు యెక్కువలాభాలు తీయకుండా చూడాలని సూచింపగ, ఆ విషయం కలక్టరుగారు తగుచర్యేర్పాటు చేయగలరనిరి.

రేషనింగు కార్డులు

మదరాసు రేషనింగు ఆఫీసరు యిట్లు ప్రకటించుచున్నారు:—

మదరాసు నగరంలో ఎ. ఆర్. పి. వార్డులు రేపు 22 తేది నుండి రేషను కార్డులు గృహస్థులకు పంచిపెట్టుదురు. గృహయజమానిగాని మనవా వెవరైనగాని 22, 23 తేదీలందు యిండ్లలో నుండి రసీదులిచ్చి రేషను కార్డులను పుచ్చుకోవలెను. 25 వ తేదీలోగా ఎవరికైనా కార్డు అందకపోయినచో గృహస్థులు ఎ. ఆర్. పి. పోస్టునకు పోయి తీసుకొనవలెను. అక్కడ దొరకక పోయినచో సర్కిలు రేషనింగు ఆఫీసరు దగ్గరకు పోయి కార్డు కొరకు దరఖాస్తు పెట్టుకోవలెను.

హోటల్సు, సంస్థల యజమానులు తమ పెర్మిటులను రేషనింగు ఆఫీసరువద్ద (శ్రీరామ బిల్డింగ్సు, మౌంటురోడు, మదరాసు) 23-26 వ తేదీలోగా ఏరోజయినను పోయి తెచ్చుకోవచ్చును.

కిరసనాయిలుకు బదులుగా ఆముదం

ఆముదం పంటకు కొత్త గిరాకీ

షిల్లాంగు, ఆగస్టు 18:—

ఇంజను చక్రములకు, ఇరుసులకు అరుగుదల లేకుండా లూబ్రికేటింగు ఆయిల్ (కందెనచమురు) వేయబడుచుండును. ఇది వరలో నుడ్డిరకం కిరసనాయిలు ఇంజనుల కందెనచమురుగా దేశమంతటను ఉపయోగింపబడుచున్నది. దానికి బదులుగా దేశంలోని చమురుగింజల ద్వారా తీయబడే చమురును ఇంజనుల కందెనకు ఉపయోగించుటకు సాధ్యమగునా లేదాయని చాలా పరిశోధన జరిగెను. ఈ పరిశోధనల ఫలితంగా ఆముదమునూనెకునును నూనెయున్నూ కందెనచమురుగా వాడవచ్చునని నిర్ణయింపబడెను. కనుక యీ విధంగా తయారుఅయ్యెడి కొత్త కందెనచమురును 12 వేల టన్నులు మొదలు 15 వేల టన్నులవరకు దేశంలో తయారుచేసి అమ్మవచ్చునని అంచనా వేయబడెను. దేశంలోని పెట్రోలియం కంపెనీలు యీ కొత్తకందెనచమురునుఅమ్మదలచియున్నవి. ఇందువల్ల దేశంలో విశేషంగా ఆముదపు గింజలపంట వృద్ధికాగలదు. ఆముదాల పంటకు మంచిగిరాకీ ఏర్పడగలదు.

రాకపోకలు

మదరాసు, ఆగస్టు 21:—

డబ్ల్యూ. హెచ్. పోబార్టు ఐ.సి.యస్. గారు పోస్టు టెలిగ్రాపు డైరెక్టరు జనరలు యీవారాన్ ఉదయం బొంబాయికి వెళ్లిరి.

కావలెను

గొప్పరకము సిగరెట్లు, బూట్ పాలిష్, సిరా, పెట్రోలు, & కిరోసిన్ బిళ్లలు, మంచివూలు, గడియారాలు వగైరాలకు ప్రతిపట్టణములోను ఏజెంట్లు, సుపరిస్థాలు, ఆర్డర్సైజర్లు ఇనస్పెక్టర్లు కావలెను. మరతులు వగైరాలకు వ్రాసి తెలిసికొనుడు. F 1 (2-85)

FEDERAL INDUSTRIES,
P. B. 330, LAHORE.

జ్యోతిషము

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్లకవరుసహా పంపుటకు రు 1/8/- సం॥ర ఫలితం నెలవారీ రు 1/12/-, పండిత నేమాని సోమేశ్వరశర్మ, కాకినాడ.

—:జాతకఫలములు:—

జనన తేది, జనన కాల ఘడియలు, ప్రస్తుత వయస్సుతో 2 అరచేతుల ముద్రలు పంపినచో జాతకుని ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని, 1 సం॥వరకు మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 అగును. ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (వయా) తెణుకు, తూర్పుగోదావరిజిల్లా.



డిస్ట్రిబ్యూటర్లు:
ఇ. సి. ఎం. పో. బా. 250, మద్రాసు.
తెనాలికి ఏజంట్లు:— ది మెడికల్ స్టోర్సు.

సరస్వతీ పాకెట్ డిక్షనరి

బజారులో నున్న ఈ మాదిరి